శ్రీ

శారదావిజయము

SARADA VIJAYAMU

గ్రంథకర్త,

కొడాలి సత్యనారాయణరావుగారు

K. SATYA.NARAYANA RAO

ప్రకాశకులు,

టి. వి. రమణయ్య అండ్ బ్రదర్సు

నేషనల్ బుక్కుడిపో, రాజమండ్రి.

మొదటికూర్పు 1000 ప్రతులు

ముద్రాపకులు

కనుమూరి సుబ్బారాయ సోదరులు

స్కేప్ అండ్ కంపెనీ,

కాకినాడ.

1924

[వెల 0—12—0

ఈనాటకమునందువచ్చు పాత్రలు

పురుషులు		స్త్రీలు
1 మాధవవర్మ:—		1 శారద:—
2 వీరవర్మ:—		2 వృద్ధవేశ్య:—
3 కీర్తివర్మ:—		
4 శూరవర్మ:—		
5 విక్రమవర్మ:—		
6 తారిగుబోతు:—		
7 రాముఁడు 8 పాపుఁడు	చోరులు:—	
9 హాసనల్లీఖాన్ 10 శిలార్ బేగ్	రాజభటులు:—	
11 వెంకటశాస్త్రి 12 రామావధాని	బ్రాహ్మణులు:—	
13 భటుఁడు:—		
14 సదానందమూర్తి:—		

శ్రీ.

శారదావిజయము.

ప్రథమాంకము.

రంగము — పాడుపడిన యొకయిల్లు.

(మాధవవర్మ చంకజోలెనిడికొని ప్రవేశించుచున్నాఁడు.)

నాదనామక్రియ: — ఏకతాళం.

ఎంతఁ జేసెభగ-వంతుఁడునాగతి
బంతమూనిపలు-వంతలఁ బెట్టుచు ॥నెం॥

1. తిరిగి తిరిగి వే-సరితినిగానియీ।
పురమునందుమధు-కరములభింపదు ॥ఎం॥

2. తొలిపుట్టునసే-రలబాధించితో।
గలుగఁజేసెఫల-ములునీనాటికి ॥ఎం॥

3. ఆకలికినినే-వాగఁగఁజాలకో।
హాహా! కరవయ్యెనే-యుండదెధర్మము ॥ఎం॥

కట్టా! హాబ్రదుకెంతటి దుఃఖభాజనమైనది ?

ఉ. పినతనమందె తల్లి నను వీడి దివంబు నలంకరించె; నా
జనకుఁ డరణ్యసీమలను సల్పుచునుండె విరాగియై తపం

బును, నీక నా మొగంబుఁ గను । పుణ్యులెవ్వారలు? దిక్కు లేని ప
క్కినయితటంచు జాలిఁగని । గింజలు గుప్పెను వేయరైరిగా.

దయామయా! పరాత్పరా! పూలఁదాల్చినచోటనే గట్టెల మ్మించు నీచెయ్దములఁ దలంచి యేమని విలపింతును? ఔరా! ఎంతలో నెంతవిపరీతము జరగినది.

సీ. భవ్యమందిరముల । వాసంబుఁ గనునట్టి
వానికా? యీపాడు । పడినయిల్లు
మృదుశయ్యలందున । నిదురఁ జెందెడు నట్టి
వానికా? యీ బూది । పైని పడక
సతము రాజాన్నభో । జనమెనర్చెడు నట్టి
వానికా? యీ యుప । వాసబాధ
బంగారు జల్తారు । పంచెలఁ గట్టెడు
వానికా? యీ చిన్గు । పాతబట్ట
గీ. యీయవస్థల కేమిగా । నీ! యిటులనె
బిచ్చమెత్తుక జీవింప । వచ్చునంచుఁ
దలఁచుచుండఁగ నాదు సో । దరికి నాకు
దైవమా! దూరముగఁజేసి । నావె! తగవె?

హా! సోదరీమణి! శారదా! ఎక్కడనుంటివో! ఏమని బొగులుచుంటివో! ఏకాకినివై యేక్రియ నల్లాడుచుంటివో! ఏదుర్మార్గుని బాఱికిఁ జిక్కి తపించుచుంటివో! ఏయరణ్యసీమలఁ దోవఁదప్పి యే ఘాతుక మృగంబుల పాలఁబడితివో! ఏమనిదలంతును? ఎంతని విలపింతును? ఎంతని ధైర్యమువలంబింతమన్నను పొంగి, పొరలి, యుబికి, నన్ను వేధించు నీదుఃఖంబు నన్ను బాయకున్నది గదా?

మ. కుసుమవ్రాటికిఁ గట్టుగుడ్డకును గా । కుఱ్ఱజెందెదె నేనెక్కచోఁ
బడి యుండంగలవారమంచును దలం । పక్ దైవ మీరీతి నె

క్కఁడవై రాత్రిఁ బవల్ గృశింపుమనుచుఁ గాఠిన్యముఁ జూపి, యీ
పుడమిఁ ద్రిమ్మఱఁ జేసితే! కటకటా! పూర్ణేందుబింబాననా.

దైవమా! ఈ లోకములోని కష్టములన్నియు నాకొఱకే సృజించితివా? ఈకష్టంబుల ననుభవింపఁదగి నీ కన్నులకుఁ గనుపించిన వాఁడను నేనొక్కఁడనేనా? లోకరక్షకా! తల్లి లేకఁ, దండ్రికి దూరస్థుఁడనై, యిల్లువాకిలి లేకఁ, గూడుగుడ్డ లేక, నల్లోయని యేడ్చుచు నట్టులనే గాలంబుఁ గడపుకొనుచుండ నప్పటికిని నిర్దయుండవై నాసహోదరికిని నాకుఁగూడ వేఱుఁ జేసితివి. అంతటితో నైన నీమంట తీఱదయ్యె. నాపై నీకీ యకారణవైరంబుఁ గల్గుటకు నేను నీయెడఁ జేసిన మహాపరాధ మేమి? దీనదయాళూ! నీదీనదయాళుత్వ మెందుడాగినది? ఇంతవిశాలమగు పట్టణంబయ్యును, నెందఱినో భాగ్యవంతులఁ గలిగినదయ్యు నెంతటి సిరిసంపదలతోఁ దులఁదూఁగుచున్నను, నేమిలాభము?

గీ. అన్నమో! రామచంద్రా యటంచుఁ బెద్ద
యెలుగుచే నెంత గోలిడ నేని వినరు
తలుపుఁదీయరు, బీదవా రలనుగనరు
పట్టెడన్నంబు నిడరిది యెట్టిగతియొ.

క్షత్రియకులసంజాతుఁడనై యుండియుఁ గాలమాన పరిస్థితు లిట్టిగతికిఁ దెచ్చుటచే మానాభిమానముల విడచి నోరుదెఱచి తల్లీ! కబళమమ్మాయని యాఱచుచుండఁగా నొక్క మానవునకైన నాపైఁ గరుణరాదే? ఈపురజనుల హృదయంబులన్నియు నుక్కుముక్కలతోఁ జేయఁబడినవా యేమి చెపుమా? కాకున్న నిట్టి కాఠిన్యమేల వహింతురు? ఔరా కడుపులోఁ జిచ్చుఁబెట్టినట్లుగ దహించుకొని పోవుచున్నదిగదా? అక్కటా! ఆఁకటిబాధ యెంత చెడ్డది?

సీ. తడిలేకనాల్కపైఁ దడఁబడు మాటలు,
నడుమగఁ గాళులా వడఁకఁదొడఁగె,

మెడఁద్రాలుఁ, గన్నులుఁ బడెను, శారీరమా
శుష్కించె, దార్ఢ్యంబు శూన్యమయ్యె,
మది కేమిదోఁచనీయదు, మెదుఁజోరనీదు,
దుర్భరంబగు బాధఁ దోపఁజేయు,
నిదురఁబోనీదు, నెమ్మదిగ నుండఁగనీదు,
కడుపులోఁ జెయిఁబెట్టి కలఁచుచుండె,
గీ. ఇట్టివారలు యీపురి నెందఱుండొ
వారలేగతి మనుచున్నవారొ; గాని
కటకటా యేరికైన నాఁ కంటిబాధఁ
గడచుటన దుర్భరంబగుఁ గాదెచూడ.

ఇట్టిబాధచేఁ దపించువారిని యాదరింపఁజాలని సంపన్నులుం
డిననేమి, లేకుండిననేమి? ఆహా! ఏమియీమానవుల వెఱ్ఱిమమకారము.

గీ. పిల్లికైనియు బిచ్చంబుఁ బెట్టకుండఁ
బొట్టకెన్నిదినకఁ గూడఁ బెట్టిపెట్టి
చచ్చునప్పుడుఁ దమతోడ వచ్చునంచుఁ
దలఁచుటలు వెఱ్ఱియంచును దలఁపరయ్యె.

ఏదిముట్టి సంగతి యెట్లున్నను ముందు,

గీ. కఱ్ఱలను జేతఁగొంచుఁ జీకాకుఁబడుచుఁ
గసరికొట్టుచు గెంటుచుఁ గఠినములగు
దూషణములాడి మితిలేని భాషణములఁ
దెలిపెడిఁ బ్రియోజకత్వంపు దివ్యమహిమ.

అంతియగాక,

గీ. కుంటివా నీకు గుడ్డియా? కూలి నాలి
జేసికొనరాదె ? యీదొంగ వేసములను

వేసికొననేల ? మమ్ము నేకేడ్పింపనేల
టచుఁ గుళ్ళంకలను బచకరించుచుండ్రి.

కొండొక కాలంబున సమస్తైశ్వర్యములతోఁ దులఁదూగి, సకలభోగంబు లనుభవించిన నేను బరువుల మోయఁగలుగుదునా ? సిగ్గువిడచి, నాటివారలు నవ్వెదరన్న రోసంబు లేకఁ జేయుచున్న యీ పనికే నెంతయుఁ గుందుచుంటిని. దైవమా! నాకీ కష్టంబు లవశ్యానుభోక్తవ్యంబు లేనా? నాదారిద్ర్యమునకు విముక్తి లేదా? నేనిట్టుల వారి వీరిచేత నీడ్పింపులఁ బడుచుండవలసినదేనా? శరణాగతవత్సలబిరుదాంకితుఁడవు; ఆపన్నివారకుఁడవు; అనాథరక్షకుఁడవు. మాయట్టి వారిబన్నంబు లుద్ధరించవా! తండ్రీ నీకింతటిపగ జనించుటకు నేనొనర్చిన మహాపరాధ మేమి?

గీ. బాలకుఁడనౌట లోకానుభవము లేదు
నిన్నుఁ బూజించువిధము నేనెన్నఁ డెఱుఁగ
నేర్పు నాతల్లి సనుపిడికే నేలఁ బాసె
నన్ను క్షమియింపరాదె నాకన్నతండ్రి.

(అంతట వీరవర్మప్రవేశము)

వీర — ఎచ్చటనో ఆర్తారవంబు వినవచ్చుచున్నది. (అటునిటుఁ జూచి)
ఈ బాలకుఁ డెవ్వఁడై యుండును?
సీ. చినిగిపోయిన పాతపంచె నుధరించి,
ధూళి గప్పిన హృదయంబుతోడఁ జంక
జోలె నొకదానితోడ వస్తులతో మాడి
నట్టుగాఁ గాన్పడెడి నీతఁ డెట్టివాఁడో?
అబ్బాయీ! నీ పేరేమి?—

మాధ — (మాటాడకుండును)

వీర—అబ్బాయీ! నీపేరు చెప్పుటకే సందేహించుచున్నావు. కారణం బేమి!

మాధ—అయ్యా! మ తేమియును లేదు. బ్రతికి చెడినవాఁడ నగుటచే పేరు చెప్పుకొనుటకు సిగ్గుపడితిని.

వీర—బ్రతికి చెడుటయనఁగా ?

మాధ—పూర్వ మొకప్పుడు సమస్తభోగములతోఁ దుల్తూఁగి కారణాంతరములచే నీయవస్థకు వచ్చుటయే బ్రతికి చెడుట.

వీర—(తనలో)వీని కంఠస్వరమును బట్టిచూడఁగా

గీ. వెనుక నొకసారి యెప్పుడో విని నయట్లుఁ
దోఁచుచుండుటెగాక బం గుగుఁడటంచు
స్వచ్ఛమగుమాటచేఁ దేటఁ బడెడియిత్తఁడు
నానహోదరిపుత్త్రుఁడౌ నా? (ఆలోచించి)యడిగెద.

మాధవవర్మా!

మాధ—మీరు దివ్యజ్ఞానసంపన్నులవలెఁ దోఁచుచున్నారే. లేకున్న నాపేరు తమ కెట్లు తెలిసినది?

వీర—నీ వెన్నఁడైన ననంతపురంబునకు వచ్చియుంటివా!

మాధ—అయ్యా!—నేను వచ్చియుండ లేదుగాని మాయమ్మ దనపుట్టినిల్లు అనంతపురంబనియు నాకచట వీరవర్మ యను మేనమామ యొకఁడుగలఁడనియు నప్పుడప్పుడు జెప్పుచుండఁగా మాత్రము వినియుంటి.

వీర—అయ్యో! బాలకా! నీ కెంతటియవస్థ పట్టినది!

సీ. పసివాఁడవగునిన్ను వదలి నీజనయిత్రి
స్వర్గంబు జేరెనే? సద్గుణాఢ్య
జనకుండు వైరాగ్య మునుబూని తపసియై
విపినంబుఁ జేరెనే విబుధవర్య

పూర్వపుణ్యవైభవం । బులువమ్ముకొంచు మీ
రేకాకులైతిరే? । యీకరణిని
మధుకరమెత్తుచు । మనుచుంటిరే మీరు!
యిల్లువాకిలిలేక । నిల్గుచుండి
గీ. బందుగుండవయ్యు నేనిట్లు । బ్రతికియుండి
క్షేమములవిచారింపక । సిగ్గులేక
యకటకటా యెట్టిగతిలోన । గాంచితి నిను
దిక్కుమాలినవాతెల్వి । తెల్లవాఱ. 11

మాధ—అయ్యా! మీరెవ్వరు? నాస్థితికి మీరిట్లువగవంబనినేమి?

వీర.—నాయనా! నేనేమనిచెప్పుదును?

మ. ఘనసంపద్విభవుండనయ్యు మిములన్ । గష్టంబులోనుండఁజూ
చినపాపాత్ముఁడ,మూర్ఖచిత్తుఁడను, దు । శ్శీలుండ,నీమేనమా
మను నేనేసుమివీరవర్మను, మహా । మాంద్యంబు తీండ్రింప నే
గననైతిన్ మిమునింతదాకను నపేక్ష్యాతిన్ ధరన్ బ్రోయఁగన్ 12

మాధ—ఏమీ! నా మేనమామ వగువీరవర్మవునీవేనా? హా! మామా!
మామా!

మ. లలితానందవిశేషదాయకమహా । లక్ష్మీవిలాసంబునై
గళలన్ జిమ్మెడు మత్సహోదరిని ను । గ్రక్రూరులై యెవ్వరో
బలవంతంబుగ దొంగిలించె,నిఁక భ । వ్యంబైన నాదివ్యమం
గళరూపంబును జూడఁగాఁదగిన భా । గ్యంబబ్బునే? మాతులా 13

వీర—మాధవవర్మా! ఏమి! ముద్దుచెల్లెలు శారద దొంగిలింపఁ బడినదియా! ఎట్లు!

మాధ—మామా! అదియంతయు నేమో యింద్రజాలమువలె నున్నది. ఒకనాఁడు నేనుయథావిధిగ. జంకజోలెనిడుకొని పురంబులోనికి భిక్షాటనంబునకై, బోతిని; గాని మచ్చుటకేని పిడికెడు బి

ప్పమెప్పటను జేకూరదనుచు గృహస్థంబులందో నింటికిం బో
వుట యుత్తమంబుగాదని యీయూరిచెంగటనున్న యొకపల్లె
కుం బోయి పిండంపుతండులంబులసేకరించుకొని వచ్చునరికిం జె
ల్లెలు గాన్పింపదయ్యె. అంతగోలపెట్టుచు నూరంతయుం గలయ
వెదకితినిగాని సోదరిజాడ తెలియదయ్యె. ఎందఱినో విచారించి
తింగాని సరియగు సమాధానంబిచ్చువారలే గానరైరి. మా
మా! ఈపురవాసుల విపరీతస్థితుల నేమని తెల్పంగలను?

సీ. పొరుగూరుబిచ్చంబు । కొఱకుం బోవుచునుంటి
నంచు మాతోం జెప్పె । ననెడివారు
మాయన్న గనుపించె । నా? యంచు నడుగుచు
నావీథిలోమెసం । చనెడివారు
దుర్మార్గులెవ్వరో । దొంగిలించియెయుందు
రటుపీడ భావ్యమా । యనెడివారు
మీచెల్లెలెవ్వరో । మే మెఱుంగుదు
మటుపోయి యడుగుమం । చనెడివారు

గీ. పరిపరి తెఱంగులను దెల్పు । వారెగాని
జాడల నెఱింగి తెలిపెడి । సత్పురుషులు
గానగారారు యొకరేని । కాలగతిని
దూఱుచేమని నేనేడ్చె । దో మహాత్మ. 14

మామా! ఈసంగతి నిట్లుండనిమ్ము.

శా. ఏయాధారము లేక దిక్కు సెడి నే । నీలాగు భిక్షాటనల్
జేయన్ జూచుచునూరకుండిరయ యో । చీ! యన్న మోరామచం
ద్రా! యెంచు న్విలపించుచుండఁగ దయా । దాక్షిణ్యముల్ బూని యే
సాయంబున్ బొనరింపఁజాలనిఖలుల్ । జన్మింపనేలా ధరన్ 15

ఏమానవుని దిలకింతుమన్నను తమయైశ్వర్యములను, తమప టాటోపములను జూచుకొని మురిసి తబ్బిబ్బులగు వారలేగాని యనాదరణంబునఁ జేరఁదీసి పిడికెడు కబళం బిడఁజాలని యిట్టివజ్ర కఠినహృదయు లిట్టి తుచ్ఛులుండిన నేమి, మండిన నేమి? మామా! చూడుము. నాయవస్థ యెట్లున్నదో?

గీ. అంగములు సన్నగిల్లె మా కి టాడఁజాల
ఉంటి లేవంగఁజాల నా కి యొడలు నడఁకు
నాల్కపైఁ బడిలేదు కి నాకు నిట్టి
యిక్కటులుగల్గునంచు నే కి నెంచనైతి 16

అయ్యో! మామా!

ఉ. సోదరియొంటిగా నెటుల కి సురిక్కుచున్నదొ యంచు నేడ్వ నా
బాధ భరింపలేక నిటు వచ్చె కి నవస్థలటంచుగుందనా
ఆదరణంబు లేదని య కి హర్నిశముల్ మదిజింతనొందనా
యేదియుఁదోఁచ కిక్కరణి నేడ్చుచు కి నుంటినిస్సుఖమ్ము మాతులా 17

ఇట్టియగచాట్లఁ బడుచుండియు నాయవస్థలకుఁ గుందుచు దైవ విధికి దూరుచుఁ జావక నిట్లు జీవచ్ఛవంబనై యింకను బ్రతికి యున్నాఁడ.

వీర—కుఱ్ఱా! నీవంతటి యవస్థలోనున్నను జూచుచు నూరకుంటకు నీ యూరంతయు గొడ్డుపోయినదియా యేమి?

మాధ—కాకున్నచో నేనాత్మహత్యకేఁ బ్రయత్నింపకుందునుగదా!

వీర—బాలకా! నీవంతటి ఘోరకృత్యంబునకుఁ గూడఁ బూనుకొంటివా! ఎంతమాటవిననైతిని:—

మాధ—మామా! సహోదరీ వియోగంబును భరియింపఁజాలకను, ఈపురవాసుల విపరీతస్థితిఁ గాంచి నాదుర్భరజీవితంబును ద

లంచుకొనుచుఁ జేయఁదగిన కార్యం బేమియుఁ దోఁపక నట్టికృత్యంబునకుఁ గడంగితి.—అటుల నే నాత్మహత్యాపాతకంబున కొడిగట్టుకొని యురిపెట్టుకొనుచున్నంతలో నెవ్వరో యొక్క మహానుభావుండరుదెంచి నన్ను మందలించి, నాయురిత్రాడు లాగివైచి, నన్నుద్ధరించుటకై తనయింటికిఁ గొనిపోయెను; గాని భగవంతుఁ డన్యథా యూహించి యచిరకాలమునకే వానినిఁ గూడ మృత్యుదేవత లాగికొనిపోయినది. అందుచే మఱల నెప్పటి యట్ల నాకష్టంబులకు నేను పాల్గావలసి వచ్చెను.

వీర—పుత్రా ! గతజలసేతుబంధమునకై విచారించిన నేమి ప్రయోజనము ! ఎట్టవారికేనియుఁ గష్టములు తప్పవుగదా ! నాయనా ! కష్టశుభములు కావడికుండలవంటివి-నీవు నావెంటరమ్ము. నీవింకఁ గష్టంబులఁగుడువఁబని లేదు. నీ కేకొంతయు రానీయక నా పుత్రునితో సమానముగ నాదరింతును-లెమ్ము.

మాధ—మామా! విపులదుఃఖార్ణవమునఁ బడి కొట్టుకొనిపోవుచున్న నన్ను తామేరీతి నాదరింపఁగలరు-చూడుఁడు:—

సీ. కని, పెంచి, పెద్దవా । నిని జేసిపోయిన
మాతల్లి నేకిరియ । మఱచువాఁడ
తపసియై కానసాం । తరములకేగిన
మాతండ్రి నేరీతి । మఱచువాఁడ
గడియయైనను నన్ను । విడనాడియుండని
మాసహోదరి నెట్లు । మరచువాఁడ
సర్వభోగములిచ్చి । సతతంబుబోషించు
మాసంపదల నెట్లు । మఱచువాఁడ
గీ. పొట్టకున్న గూడుగట్టంగ । బట్టలేక
ఆయినైచిరకాలంబు । బ్రతుకుటకయి

మానము భిమానములనెల్ల మంటగలిపి
చేరుటొప్పునే? మీయింట సిగ్గులేక!!

వీర—అబ్బాయీ! ధనవంతులకేమి, బీదవారలకేమి, దైవవిధివలన కష్టంబులుగల్గుచుండును. ఆపత్కాలంబునఁ జలింపనివాఁడే గుణవంతుఁడు. కాబట్టి వగపుడీడి నావెంటరమ్ము. శారదాన్వేషణార్థమై వెంటనే చారులఁబంపి వెదకించెదను. మనముగూడ నశ్రద్ధచేయకఁ గొన్నితావుల వెదకుదము—లెమ్ము-సన్నద్ధుఁడవు గమ్ము.—

మాధ—మామా! నీవెంతచెప్పినను నామనంబునకు నచ్చకున్నదిసుమా! ఏమందువా?

గీ. కాలవశమునవాటిల్లు కష్టములకు!
వగచుచుండియు బంధుల వంచఁజేరఁ
గలుగునీర్ష్యయు నప్రతిష్ఠ గణనఁజేయఁ
దరమె బ్రహ్మకు మఱి వాని తాతకేని.

వీర—నాయనా! నాయెడలనేనా నీకట్టిభావముదయింపవలసినది! నీవు బాలుండవు. లోకానుభవమెఱింగి మాటాడుము—ఓయి పిచ్చివాఁడా! ఎందులకీ యక్కఱకురానిమాటలు. లే లెమ్ము.—

మాధ—మామా! నీవు నారక్తబంధుండవైనంతమాత్రమున నా మేనయత్తకు నాపైయాదరభావముదయించునని యెట్లు చెప్పఁగలవు?

వీర—ఆప్రసంగములన్నియు నావల ముచ్చటించుకొనవచ్చును. కాలవిళంబమొనర్పక రమ్ము.

మాధ—కానిందు పెద్దలమాటల వినకపోవుటయేల! (తనలో) హా! హా! దైవమా! ఎంతచేసితివి?

పూరికళ్యాణి:—రూపకం.

దేవా నీమనమునఁ గృప - భావింపక లేవైతివి।
ఈవిధమునఁ గాసిపెట్ట - నేమి నేరముఁ జేసితినో ॥ దే॥

1. సిరిసంపదలా వరుసను - హరియించితి వెంత ఘోరమిా
చిరుత నిలువనీడ లేక - జేసితి వేమందునునో ॥ దే॥

2. తల్లిదండ్రులగోలుపుచ్చి - చెల్లెలి దూరముగఁ జేసి!
యిల్లమున నేమని సంతోసము - నొందుచుంటివో ఎరుగఁజాల ॥ దే॥

3. వారివీరి పంచల - నిల్వఁగఁ జేయుచుఁ బంపుచుంటివి!
ఆరీతిగ సకలభోగము - లనుభవించిన బాలకునిటు ॥ దే॥

మ. వరుసన్ బాటులు దీర్చి యెందఱో భుజింపన్ ముచ్చటన్ గొల్వసుం
దరహర్మ్యంబును గోలుపుచ్చి పరపంచన్ జేర్చుచున్నావు మా
సిరిసంపత్తులనున్ హరించితివి నీ చిత్తంబునందింతదు
ర్భరమా యాగ్రహమూన నేమి కతమో? భావింపలేనైతిఁగా. 20

ఓయార్తత్రాణపరాయణా!


మ. తలిదండ్రుల్ మఱి వేఱు లేరు సిరియంతంబందె నాముద్దుచె
ల్లెలు దుర్మార్గులపాలఁ జిక్కెఁ గద యే లీలన్ ననున్ బ్రోతువో
తెలఁపన్ లేదు మనంబునందున దురంతంబైన దుష్కార్యముల్
దొలఁగం జేయఁగదయ్య యిక్కటులనెంతో ప్రేమ నారాయణా.

వీర—మాధవా! ఏలజాగొనర్చెదవు. సన్నద్ధుఁడవుకమ్ము.

మాధ—మామా! జాగేమియును లేదు. వచ్చుచున్నాఁడను. సన్నద్ధుఁడనగుటకు నాకడ నేమున్నది?—చూడుము!—

గీ. మూటలంగట్టగా వస్త్రములును లేవు
పాత్రయును లేదు ద్రవ్యమా! పైసలేదు
జోలెయును నేను సిద్ధమె చోటికేని
వచ్చుటకుఁగాని దుఃఖమే బాయదయ్యో.

అయ్యో! కానున్నది కాకమానదుగదా. నడువుఁడు. (నిష్క్రమింతురు)



శ్రీ

శారదా విజయము.

ద్వితీయాంకము.

[కల్లుముంతతో సురానందుడు ప్రవేశము]

ధన్యాసి—ఏకతాళం

కల్లా! నీదర్శనము! వల్లాధన్యతగాంచె!
నుల్లము వెడికంజల్లె నేత్రములెంతో ||క||
భారతభూమినిల్వగనీడనిచ్చితివి।
పాలించుచుండెసుఖ పడుమన్నుమోతాటి! ||క||
తనువులర్పించిమా ధనధాన్యములనిచ్చి!
తగుపోషణము జేసి! దనరుచుంటివిమితాటి ||క||

(స్వగతము) నాకుమావాండ్లు నామకరణముఁజేయుటలో నేమియుఁ బొంఁబడలేదు. ఈమత్తు చేతనప్పుడప్పుడు నన్ను నేనే మఱచుచుందును. లోకులన్నఁబడుగాకులు. వాండ్లు నన్నుఁజూచి హేళనలకుఁగడంగుదురు. వాండ్లకేమి తెలియును దీనిలోనుండు రుచి! సురాపానములోనిరుచిపచులనెఱింగి దానిసారమును గ్రహించుటచేత నేగా దేవతలకు సురలని పేరువచ్చినది? త్రాగలేనివాఁడు త్రాగుఁబోతని వేమన్నగారు కూడా విశ్వసించినారు. వ్యాసులవారుగూడా దీనిసంగతి నెఱిఁగియేయున్నారు. వారికన్నమనమేమితీసిపోతిమని సురాపానము నిషేధముగా

గ్రంథములలో వ్రాసినారో తెలియకుండావున్నది. ఒక్క సంగతిమాత్రముఁన్నది. నిర్మలమైనచిత్తముతో నేదియైననొకపని చేయవలయునన్నచో దానికిఁ జక్కని మార్గము సురాపానమే. సురాపానము కులగోత్రములఁ జెఱుచునఁట; దుర్వ్యసనట; పాపకార్యమట; ఇంకా యేమోయేమోయట. వాండ్లమొగము. వాండ్లకేమి తెలియును? తపస్సు చేయవలెనన్నను గూడ సురముఖ్యముగాఁ ద్రాగవలసినదే. మాబోటిగొప్పవారము సురయను పేరుతో త్రాగితే గౌరవభంగముగా నుండునని తలంచి కాచి కాచి వడఁగట్టి సీసాయిములలో బిగించి యెగుమతి చేయుంచినారు. ఈలా మమ్ములను గౌరవము చేయకున్నచో మాగతియేమి కావలసియున్నది. (అటునిటుఁజూచి) ఈయన యెవ్వరో యిక్కడ కొంగజపము చేయుచున్నాఁడు. ఈయనకుఁ జల్లఁగా దీనిరుచి జూపించి యానందములోఁ బడవైచి నాయంతవానినిగా నొనర్పవలెను. కాని యీతపోనిధి నాకుఁ జిక్కునా? ఏలచిక్కకుండును. రాజులు, మహారాజులు, రాజాధిరాజులు చక్రవర్తులంతటివారే దీనిని లెక్కలోఁబరిగణించుచున్నప్పుడు యీయన యొక్క లెక్కయా? ఏదఱు దీనిని గౌరవించనిదే దీనికింతివ్యాపకముగలిగినది? ఇదిలేని పల్లెలేదు. పట్టణములేదు. దీనినాధారముఁజేసికొని యెందఱందఱు బాగుపడి కన్నులు నెత్తికెక్కి మిఱ్ఱమిఱ్ఱి చూచుచున్నారు. ఇంతమందికాధారభూతమై ఆనందకరంబై వెలుంగు దీనిని అమ్మయ్యో—నాప్రాణములతో వదలఁగలనా? వదలఁజాలను. ఈమునీశ్వరుని పలుకరించెదఁగాక—ఓమునీశ్వరుఁడా!

విక్రి—(ఊరకుండును)

త్రాగు—చప్పున నన్ను బ్రాహ్మణుఁడనుకొనునేమో. కొంచెము విపరీతముగమాట్లాడెద. (ముట్టుకొని) ఓయీ! నిన్నేనయ్యా! పిలిస్తే పలకవేమయ్యోయ్

విక్రి—(కనులు తెఱచిచూచి) ఎవరు నీవు?

త్రాగు.—నా యవ్వారమంతా తెల్పుతాగాని నీవెవరవో నీదంగతేందో యీజపమేంటో కాస్త చెప్పు.

విక్రి—నేనా? శ్రీహరిచరణారవిందభజనాసక్తుఁడనై యీయేకాంత ప్రదేశంబున నిశ్చలమనస్కుఁడనై యుంటిని.

త్రాగు—తపచ్చేత్తుండావన్న మాట.

విక్రి—అవును.

త్రాగు—అట్టయితే మరి జడలూ, గడ్డాలు, మరి యింకా రుద్రాచ్ఛలు యియన్ని యేయి.

విక్రి—లభ్యపడలేదు. అదియునుగాక నాకీవిరాగత్వము నూతనముగాఁగలిగినది.

త్రాగు—ఏంటీ ! సంగతిచెప్పవూ? ఎక్కడన్నాకన్న మేసి పారిపోయొచ్చావేంటి.

విక్రి.—అంతటి ద్రోహములెన్నఁడొనర్చినవాఁడఁగాను—

త్రాగు—అయితే, దొంగతనము ద్రోహమేనంటావా?

విక్రి—కాదా మరి—

గీ. జారచోరత్వములు దురాశయు నబద్ధ
మాడుటయు, త్రాగుటయు జూదమాడుటయు దు
రాగతంబులటంచు శాస్త్రములు ఘోష
పెట్టుచుండుట నెన్నఁడు వినవె నీవు”

విధివశంబున నాకీగతి సంప్రాప్తమైనది. కాని ద్రోహకృత్యంబులొనర్చి పలాయితుఁడనై వచ్చినవాఁడనుమాత్రము కాను.

త్రాగు—నాకుచూస్తే నీవు గొప్పోడవులాగుండావే!

విక్రి—వెనుకటి దినములలో—

త్రాగు—నీకు పెళ్ళాంబిడ్డలున్నారా?

విక్రి—ఆసంగతులిప్పుడు నన్నేమియునడుగనలదు. అయిపోయినవాటిని మఱల జ్ఞప్తికిఁదెచ్చి యేలవిచారపెట్టెదవు? నీదారిని నీవుపొమ్ము. ఇంతకృష్ణారామాయనుకొని సుఖముగా కాలమును బుచ్చుకొందును.—

త్రాగు—అదికాదయ్యా! ఏమివచ్చావో వచ్చావు. ఆకృష్ణారామాగోవిందా అనుకోడానికే నేను నేర్చుకున్నమంత్రం వుపదేశంచేస్తే నాపేరుచెప్పుకొని బతుకుతావనియడుగుచున్నానులే. ఆమంత్రం నీవు నేర్చుకోకపోయావా, బోగవంతుఁడు కనపడనేకనపడడన్నమాట—

విక్రి—అయ్యా!—భగవధ్యానమునకుగల మహామంత్రమిదివఱకే నేర్చుకొనియున్నాఁడను. ఇంక నీయొద్దనెందు నూతనోపదేశమేమున్నది?

త్రాగు—దేవున్నికొల్సుకోవలాఅంటే యిశారంపనికిరాదు. చంతోచం వుండాల. నాకెప్పుడూ కళ్లకి ప్రత్తెచ్చమే. తల్సుకొన్నప్పుడల్లా మా రామచంద్రయ్య ఎదుఁరుగుండావచ్చి నిలుసుంటాఁడు. దానిగమ్మతు నీకు వూచాదానా మళ్లీ వొదలవుసుమీ?

విక్రి—నాకు నీవాక్యములు బొత్తుగా యర్థములగుటలేదు.

త్రాగు—నామాటలు తెల్డానికి యెల్లాయీలవుతుందయ్యా? తెల్చేలాగు చెబుతాయినుమరి. దేవుడు పెత్తెచ్చంఅవాలంటే మనచ్చంతా నిర్మలంగా వుండాలంటావా లేదా?

విక్రి—ఉండవద్దామరి!—

త్రాగు—ఆ! దారికిరా! మారాజా! దారికిరా! అందుకనే చట్కావోటుంది!—

విక్రి—చెప్పెదనన్న ఆచట్కా వినఁదగుదునేని చెప్పుము!—

త్రాగు—చెప్పినవిని యూరకుండుటగాదు. చెయ్యాలి!—

విక్రి—అవశ్యముగా—నిజముగా నమ్మహాత్ముని యహర్నిశలుస్మరించుకొనుచుంతటస్థిరచిత్తమును గలుగఁజేయుమాహాత్మ్యమందుఁగలదేని యాచరింపకుందునా?

తాగు—అదీసాగను (గ్లాసులో కల్లుపోసి యిచ్చి) ఇదేందో తెల్సునా?

విక్రి—ఇది కల్లు!—

తాగు—కాదయ్యా! చదువుకొన్న పండితు లేమంటారు ?

విక్రి—సురయందురు.

తాగు—దేవతలందఱిని సురలంటారని మాపెద్దోళ్లుచెబుతూవుంటే విన్నాను నిజమేనంటావా ?

విక్రి—నిజమే!—

తాగు—వాళ్లుతాగుతూవుంటారనె దీనికాపేరుపెట్టారుగందా. మనము తాగితే తప్పేమిటంటా?

విక్రి—పూర్వయుగములమాట మనకక్కఱలేదు; గాని యిక్కలికాలమునందు దానిని నిషేధించిరి.

తాగు—కలికాలంలో తాగినోళ్లులేరంటావా?

విక్రి—ఉండవచ్చును. కాని మనకావిచారణ మిప్పుడేల ?

తాగు—ఓయిపిచ్చివాఁడా ! దీనిమహత్తు నీకు తెల్సునా ?

విక్రి—తెలియకేమి? తెల్సును. దీనిని సేవించినవారిని

గీ. ధీయటందురుపెద్దలు । చేరనీరు
బందుగులునోటవచ్చెడు । వాసన తల
బ్రద్దలుగఁజేయు వాగించు । పరమనీచ
కార్యములకునుబురిగొల్పుఁ । గాదెకల్లు.

తాగు—అటులైన బాగా తెల్పినోడవన్నమాటే!—సూసుకో దీంతమాసా.

గీ. నిర్మలంబుగనుండును । నీమనస్సు
తగినచందోచమిచ్చునా । దైవమెప్డు
నీకుప్రత్యక్షమైకరు । ణించివరము
లిచ్చుఁగాఁబట్టిదీనిని । పుచ్చుకొమ్ము.

విక్రి—ఓహో! చివరకు బాకు హితోపదేశ మొనర్చునది సురాపాన మహిమమా! చాలుచాలు!

ఉ. ఆర్యులుతొల్లివ్రాసినమ । హత్తరశాస్త్రములందునిద్దిదు
ష్కార్యమటంచుఁదెల్పిరటు । సల్పెదురాగతుఁడన్నఁబేరితో
నార్యధరాతలంబునను । ప్రాణములన్ భరియింపనేర్తుమే
యార్యుఁడవయ్యునన్నుచెడ । నాడఁగఁజూతువదేలమిత్రుఁడా

త్రాగు—నీకూడాపుట్టింది యీదుర్బుద్ధి! వెఱ్ఱిమొఱ్ఱిసిద్ధాంతాలు కల్పించిన బ్రాహ్మణ్లలో నేవిపరీతంగా సీసాలూలొట్లూ మొగ రేస్తు వుంటే నీకేటీపరంతీసిందయ్యా!

విక్రి—బ్రాహ్మణులమీఁద నెందుల కట్టి విపరీతపువాదులు వేయఁ బ్రయత్నింతువు? ఎవ్వరోదుష్టులుకొందఱట్టివక్రగతినిసంచ రించుచున్నారని వర్ణమునకు వంకలుపెట్టెదవేల!

గీ. ధార్మికులుధర్మశాస్త్రవే । త్తలుమహోత్త
రంబులగువిద్యలనునేర్పి । ప్రజలకెల్ల
నీతిబోధకులయిజగ । త్ఖ్యాతిఁబొంది
నట్టివిప్రులదూషింప । నగునెనీకు.

త్రాగు—నేనింతవఱకు యెవర్నో తెలుపకుండావుండఁబట్టి నన్నేమో అనుకున్నావుగాని నేనూబ్రాహ్మణ్ణేసుమీ!

విక్రి—అందులకనే నీకుఁగూడ నిట్టికార్యము కూడదని విన్నవించు చున్నాఁడను.

త్రాగు—తగునాతగదా యనువిచారణ మనకక్కఱ లేదయ్యా, నీవు నిజముగా తపశ్శక్తివలన భగవంతుని కనుక్కోవాలని అనుకుంటావా, సురాపానమే సర్వౌషధముల శ్రేయము. ఎట్లా అంటావా? విను.

గీ. భయముఁ దోఁపించు నీవన ప్రాంతమందు
మనుజు లెవ్వరు నిటు రారు గనుక నీవు
పిఱికిదనమును బోఁద్రోలి గుఱినిగూర్చు
దైవమును జూతు వీసుర ద్రాగుదేని.

అయినను నీకిన్ని పరీక్షలెందులకు! ఈగలాసుతో ముందు రవ్వంత త్రాగిచూడుము. రుచిగానున్నదా నేను వేఱుగఁ జెప్పనక్కఱయే లేదుగదా ? వెగటుగానున్నదా, అప్పుడు నన్నడుగుము.

విక్రి—అట్లయిన దీనిలో నంతటి మహాత్మ్యమున్నదనియే నీనిశ్చితాభిప్రాయము.

త్రాగు—ఆహా! ముమ్మాటికి!

విక్ర—సరే. కానిమ్ము. నీమాట నేలగాదనవలయును. ఇటుఁదెమ్ము.

త్రాగు—(ఇచ్చును)

విక్ర—(త్రాగి) మిత్రమా ! తియ్యగా నున్నదేమోయి! కాని కొంచె ముండు. (కొంచెమూరకుండి) నీవు చెప్పినమాట యథార్థమే. ఇంకనున్నదా?

త్రాగు—నేఁజెప్పిన నమ్మువారెవరు? పిచ్చిపుల్లాయికిఁ గ్రిందఁగట్టివైతురు ఇదుగో. (ఇచ్చును విక్రమవర్మ త్రాగును)

విక్రి—మఱినీవు త్రాగవేమి?

త్రాగు—ఎక్కడనైనా తనకు మాలిన ధర్మమున్నదా నాయనా! త్రాగకేమి యిదుగో (లొట్టయెత్తి త్రాగును).

విక్రి—నీకు గ్లాసుకూడ అక్కఱయే లేకపోయెను!

శ్రీగు—నాకెందులకు?

విక్ర—ఇదిగో మిత్రమా! కాశీనగరమంతయు నాకన్నుల యెదుటనే యున్నది అదుగో విశ్వేశ్వరుఁడు. అన్నపూర్ణావిశాలాక్షి. కాలభైరవుఁడు. ఓహో! ఏమిదివ్యసుందరవిగ్రహములోయి! (కన్నులుమూసికొని)

గీ. నదులు, కొండలు చెట్లును న్నగునవన్ని
కలిగి మనకండ్లకు న్నింపు గలుగఁ జేయు
భూమియెల్ల దెసంపూర్ణ ముగను దిరుగు
వారుచున్నది కుమ్మరి సారెరీతి.

ఓహోహా! ఏమిరాముఁడయ్యా! దివ్యమంగళవిగ్రహమూర్తి. నీలమేఘశ్యాముఁడు. సీతామ్మవారుకూడ నున్నదే యెడమ ప్రక్కను! అదుగో ఆంజనేయుఁడు; కుప్పిగంతులు వైచుకొనుచు ఆనందసాగరంబున దేలియాడుచున్నాఁడు.

శ్రీగు—లక్ష్మణస్వామిగూడ నున్నాఁడా?

విక్రి—ఆయనపేరెత్తకయ్యా వాయనా? ఆయన నాకు నిత్యదేవుడే. ఆయననుతల్చుకుంటూనే యీలావచ్చాను:—

గీ. భార్యచచ్చెను రాజ్యము పరులచేతఁ
జిక్కెఁ గొడుకును గూఁతురు దిక్కులేక
నల్లలాడుచు నున్నట్టు లధమగతిని
జూడఁజాలక నేఁ జేరి నాఁడ నిటకు.

ఇందులో నేమిమహత్తు గలదోగాని మిత్రమా! హంసతూలికా తల్పముమీఁద నిట్టెపడుకొనఁగానే నిదుర పట్టినట్లుగా నిద్ర దానియంతట అదేవచ్చుచున్నదేమోయి?

శ్రీగు—అటులైనఁ గొంత తడవు పరుండుము. నిదుర లేచిన వెంటనే మఱల మనకాశు సురను సంపాదించి సిద్ధముగానుండెద.

విక్ర—అంతవఱకు నన్నిచ్చటనే పరుండుమనెదవా?

త్రిగు—పరుండుము. నేనిప్పుడేవచ్చెదను. (వెడలును)

విక్ర—(పరుండి) శారదా! శారదా! (లేచి) ఏదీశారద! అమ్మా! ఎచ్చటనున్నావమ్మా. (ఏడ్చుచు) ఏయరణ్యములో దిక్కులేక ఆ యన్నతోఁగూడి యుంటివో! మాధవవర్మ! నీవు నాకొడుకవేనా? నాకొడుకవైయైనచో నన్ను వెదకుచు వచ్చియుండవా? (మఱలఁబరుండి లేచి) నేను రాజునా? రాజునైతే నాసింహాసనమేది? మంత్రులేరీ? నాభార్యయేది? ఛీ ఛీ ఏదో కలవరింతలు? రాజ్యమెక్కడ-నేనెక్కడ-ఇది యరణ్యమాయెను- రాజ్యమెట్లువచ్చెను- (మరలపరుండి లేచి) అయ్యో!-నేనిప్పుడెచ్చటనుంటిని! నామిత్రుఁడేడి? ఇది మనుష్యసంచారములేని యడవిగనుక భయమువలన నిట్లు కలుగుచున్నది. నాకుభయమెందులకు! నేను త్రాగినది సురకాదా! సురాపానమొనర్చినచో! నాకుభయమెంతమాత్రమె లేదని నామిత్రుఁడు చెప్పెఁనాడు ఛీ! ఛీ! దయ్యమేవచ్చునో, భూతమే వచ్చునో దానిమ్ము రొమ్ములు పగుల చీరి నెత్తురుపీల్చును (పరుండి) హా! చచ్చితి చచ్చితి. మిత్రమా! త్రాచుపాము. నాశరీరము నిలువదు. విషముతలకెక్కుచున్నది. రమ్ము రమ్ము నాచేయిఁబుచ్చుకొని లేవదీయుము (లేచికూర్చుండి) నాశరీరమునకుఁ గ్లానియెక్కడను లేదే? నన్ను పామెచ్చటఁ గఱచినది! ఈకలవరింత లేమి? ఇట్టికన్ను మూసినతోడనే రాజ్యాధికారము వచ్చుట—పాముకఱచుట—యీవిపరీతము లేమి! సరే! నేనిఁక నిద్దురయేపోను. ఒక్కొక్కప్పుడు కలలోఁగాన్పించే విపరీతము లన్నియు నిజమవునని పెద్దలవల్ల వినియుంటిని. నాకేరాజ్యము వచ్చి నేనేరాజునైనచో యీ

నామిత్రునకు ప్రధానమంత్రిత్వమిచ్చెదఁగాక. (నవ్వుచు) నేను రాజను. నామిత్రుఁడు మంత్రి. హా! హా! హా!

త్రాగు—(చివాలునఁబ్రవేశించి) నిజమేనా?

విక్రే—అంతటి యోగ్యతఘుపట్టిన నిన్నుమఱతునా?

త్రాగు—ఒకవేళ నీవురాజగుదువనుకొమ్ము నేను మంత్రినైతే సర్వాధికారము నాకిచ్చెదవా?

విక్రే—ఇచ్చినచో?

త్రాగు—ఇచ్చినచో అని యడుగుచున్నావా యింకా! విను.

సీ. కల్లుసారాకొట్ల । వల్ల వీధులునింపి
ప్రతివాడు త్రాగగా । వలెనటంచు
వారకాంతలఁదెచ్చి । వాడవాడలనింపి
ప్రతివాఁడుభోగిగా । వలెనటంచు
కనపడ్డస్త్రీలనెల్ల । గట్టితెచ్చియుమన
పదములకడనిల్ప । వలెనటంచు
నిజముమాటాడెడు । నీచులబల్మిమై
బంధించిహింసింప । వలెనటంచు

గీ. వలయుశాసనములఁదెగ । వ్రాసిమనకు
వలయుద్రవ్యంబునార్జించు । వాడఁగాని
వారివీరికి వలెచేత । వాతగాక
కూరుచుండుమనె నే గిల్లు । కొనుచుగోళ్ళు.

(అంతయిర్వురు చోరులు ప్రవేశము)

మొదొం—అరేచిన్నోడా! యీళ్ళిద్దరెవళ్ళో యిక్కడున్నారా! వీళ్లని మనసావాసగాళ్ళుగా తీసుకొన్నామా మనయవ్వారానికేమీ అబ్బెంతరంలేదురా.

కెం దొం—మాదొడ్డఆలోసనరా సీది. ఒరేయి పెద్దోడా! రాత్రికవ్వానికియాళ్ళుకూడా మన్తో వచ్చుంటే అవెట్టెలుగూడా వచ్చేయేరా?

మొ చో—సిన్నోడా! యీళ్లెవళ్లోవలు కాడిసూదారి! ఓరాి మీారు!

విక్రి—మేమా? ఇక్కడ తపస్సుచేసుకుంటూవున్నాము

మొ. చో—తపచ్చాడుకోడానికి యీకల్లుముంతలెందుకయ్యా!

విక్రి—అదంతయు మీాకెందుకు లెమ్ము ముట్టుకోకండి.

మొ. చో—ముట్టుకోకలూ అంటుకోకలూ మాకేమీా తెల్లు. మేమెవరో మీాకు దెల్సునా? మాపేరంటే యీబూలో కాన్కగడగడాట్. అంటే తెల్సిందా? గజదొంగలన్నమాట. అయితే మునీచ్చర్లుగదా గడ్డాలేయి మీాచాలేయి చూత్తేమాకుమల్లేనే దొంగచన్నాచుల్లాగున్నారే! నిజమాడ్తా రాచరే, లేకపోతేసిన్నోడా! నూత్తావేందిరా? తెక్కలిరగమొడవేమిరా?

విక్రి—మమ్ములను గొట్టిన మీాకేమిలాభము రాగలదు? మీాయిచ్చవచ్చినరీతి నాసురయంతయు పుచ్చుకొని పొండు

మొ చో—అంటుకోకంటివే ? చిన్నోడా నూత్తావేందిరా ఎత్తిచన్నాచి! వేస్కుందాంరారా! (ఇరువురునుత్రాగుదురు)

త్రాగు—అంతయు మీారేనా?

మొ. చో—ఇదిగో పడవండి. (అందఱును త్రాగుదురు)

మొ చో—శిత్రి పెదవల్లారా!యినండి! మేమిద్దఱం మీారిద్దరుగదా మీాయవారాలన్నీ మాకూ తెల్సును లే. తపచ్చులూ దొంగజపాలుయియ్యన్ని మొందుగ్గాని కన్నాలేదారి. లాభాలు పంచుకుందారిచంరేనా? మాతోవత్తానంటారా?

త్రిగు—(తనలో) ఛీ, వహ్వా! మంచి ఆలోచనే. ఈ ముండాకొడుకును
ఎట్లయిననేమి త్రిగుడులో దింపినాను. చల్లఁగా నిందులోనికిఁ గూ
డ దింపినచో నింతబ్రతుకు దెరువుగా నుండును (ప్రకాశముగా)
ఈ సురాపానములో వున్న మహాత్మ్యం ఒకటి చెప్పడం మరచిపో
యినాను మిత్రమా! విను.

గీ కులముచూడంగఁ బనిలేదు । కొంటెవారు
మంచివారన్న భేదంబు । నెంచనీదు
అన్నదమ్ములమను భావ । మంకురింపఁ
జేసి మనకైకమత్యము । చ్చెడినికిల్లు.

అన్నాడొకాయన. ఒప్పుకుంటావా?
విక్రి—ఒప్పుకొన్నాను
త్రిగు—అందుకనే ఒక సంగతి చెప్పెదను. విను.

గీ. జోగులము నీవు నేనును । చూడ నొక్క
కాసులేదర చేతను । గాన వీరు
సోదరులు వీరితో నున్న । చో మనలకు
బ్రతుకు దెఱువుగ నుండు పో । వుదము రమ్ము.

విక్రి—నీవు గంగలోనుర కమన్ననూ ఉఱికెదను

(అంతయిరువురు రాజభటులు ప్రవేశము)

1 బం—అరే! పద్మాషుల్ యీడా వుండార్ సూడు బే. పకడో. పకడో
రే నిన్న రేత్రి ఖాడా ఖన్నం చేసి ధౌడాయించార్ రే
మొ. దొ—యీాళ్ళే యిాళ్ళే. మారాజా! మాకు ఏమి తెల్దు!
విక్రి—అయ్యా! మేము దొంగలము కాము.
బం—మీార్నల్యార్ దొంగల్ వుండార్ నూకన్నుల్ వాడ్కి ఖులాయిం
చినూసేటాల్కి మీాకీ ధౌడాయిస్తుండార్ లేదు బే

విక్రి—ఇది వట్టి అన్యాయముగాదా?

బం—అరే అన్యాయంమాదిగాదురా వెధ్వా! అల్లాకసునోరే! తుమ్కు ఫకడ్నేకు సర్కార్ హుకుందియారే! అక్కడ నీబాబు వుండార్ సెపో.

విక్రి—నాతలదిమ్ము ఛప్పఁగా వదిలినది.

గీ. ఎటులసంప్రాప్తమయ్యె నా । కీదురాత్ముఁ
డౌర యేటికిఁ జిక్కితి । వ్యసనమందు
కారణార్థంబదిట్లుగా । గడువనుండ
నేడనున్నను శక్యమే । నేఁదరింప?

(ప్రకాశముగాఁ ద్రాగుఁబోతుతో) నాకునీవెటులదాపరించితివి ?

గీ. సుఖముగానిటముక్కుపూ । సుకరమేశుఁ
గొల్చుచుండగ నాకుఁ ద్రా । గుటలునేర్పి
వీరితోఁ బాటుఁ గన్నాల । వేసికొనుచు
జీవనమొనర్పుమని యింత । చేసినావు.

త్రాగు—మిత్రమా! నన్నూరకొసిరా? అందఱము ఒక్కచోటనే యుందము నన్నువిడచిపెట్టి నేనొంటరిగనుండఁ బోవుచున్నావా సమానదశ వచ్చినప్పుడు నీకింతవిచారమెందులకు ?

గీ. కలదుమనకట స్నేహవ । ర్గంబు తగిన
వసతులున్నవి మన కుప । వాసబాధ
లేదచటభీతిలేనక । మీాద వీర
లందఱును తోడుగానుందు । రందు రమ్ము.

బం—అరే! పకడోరే అంటే గుడ్డుల్ హుర్కి సూస్తావురేబే. ఈదు బద్మాష్ వుండాడ్. (అందరిని పట్టుకొని తీసికొని వెళ్ళుదురు)



శ్రీ

శారదావిజయము

తృతీయాంకము.

ప్రవేశము శారద:—రంగము—చీఁకటిగది.

దైవమా! నాగతి యెంతకుఁ దెచ్చితివి?

గీ. తల్లిచచ్చినఁ దండ్రి కాంతారవాస
ములకుఁబోయిన రాజ్యము పరులు గొనినను
అన్నతోఁ గూడి సుఖముగా నున్నదాని
యీగతిని వేఱుఁ జేసితే నేమనందు

ఈతుచ్ఛుఁడు నాపాలిట నెటుదాపురించెను? నీతండ్రి నిన్నుజూడ భ్రాంతిఁజెంది తీసికొనిరమ్మనెనని చెప్పి మోసగించి తెచ్చి యీయింటఁ బడవైచి అయ్యో! కాముకపాతకిలోనై యింతటి అన్యాయమునకుఁ బాల్పడియెనే? ఈమాయా వ్యూహంబిట్టుల పన్నునని యెఱుంగక మోసపోతినే? అయ్యో! నా కిచట దిక్కెవరు! శరణాగతవత్సలబిరుదాంకితుఁడవైన హా కృష్ణా! ద్రౌపదీమానసంరక్షకుండవగునీవు ఆర్తావనదీక్షాపరతంత్రుఁ డని విఖ్యాతిగడించి యీదిక్కులేని పక్షి యిక్కరణిని బొక్కుచుండ చిక్కులంగొని దిక్కయి బన్నంబునుండి తొలంగించుట

తృతీయాంకము.

నీకొక్కఘనకార్యమే— (అన్ననుద్దేశించి) అన్నా! మాధవా! నేనే కారణమై యెటనుంటివో యని యెంత వెదకుచుంటివో! కాన్పించనైతివని యెంతతల్లడిల్లుచుంటివో! దిక్కులేనివాఁడవైతివని యెట్టిఘోరకార్యమునకు ప్రక్రమించితివో! ఏమనితలంతును! ఎంతనివిలపింతును! నాయీవార్త నీకుఁ దెలుపువారెవ్వరు? నీయునికినాకెఱిఁగించువారెవ్వరు? ఓ శశిదివాకరులారా! ఓతారలారా! ఓ మేఘములారా! ఆకాశసంచారులు గదా! ప్రపంచమంతయుఁ దిలకించుచుందురుగదా! నాయీదీనావస్థను విలోకించి నామొరాలకించి యీక్రూరులవిపరీతచెయ్దములఁ దిలకించి నాసహోదరునితో వచియించరాదా? నేనున్నయిత్తావును వానికిఁ గనఁ జేయరాదా? అయ్యో! ఎవ్వరును నాకూయి నాలింపరైరే ఓ సూర్యచంద్రనక్షత్రమేఘంబులారా!

గీ ఎట్టిపాపంబు జేసితి నేను తొల్లి
ఎవరికెడబాటు జేసితి నిప్పుడిట్టి
దుర్గతులపాలఁ జేసి నా తోడ నెవరు
మాటలాడరు నాగతి మాటయేమి?

ఉ॥ చీఁకటికొట్టునందు ననుఁ జేర్చియె యేనిమనంబుద్రిప్పిన
న్నాకపటాత్ముతోడఁగలి యంగను జేయఁగఁజూచుచుండమీ
రీకుటిలప్రయత్నముల కెంతయుమానము దాల్చియుందుర
య్యో! కలుషంబటంచు మది నూహ యొనర్ప రిదేమిపాపమో

గీ. ఆర్యమతసాంప్రదాయము లంతరింపఁ
జేతురా! ధర్మమడుగంటఁ జేతురా య
ఘంబువృద్ధిఁ జేతురా ఖలులతోడి
జగమునిలఁ బెట్టఁజూతురా సర్వసాక్షి
వారికింక రవిడూతున్యాయంబు లేదె?

ఆహా! ప్రపంచధర్మమెంతటివిపరీతదశయందున్న యది

సీ. సూనృతంబునశించె । కుంతలుపెచ్చెరి
కల్లంగడులువిస్త । రిల్లుచుండె
కులసతీమణులయు । ద్ఘోషలుమితిమీఱె
ప్రబలెనధర్మంపు । వర్తనంబు
ఆత్మలాభపరాయ । ణాభిలాషులుమీఱె
దానధర్మంబులు । దగ్ధమయ్యె
పాంథులబల్మిని । బట్టిదోచెడువృత్తి
చోరులకుఁ సదా । చారమయ్యె
కూడవని నోరుబెట్టుక । గోలవెట్టు
వారికాబండబూతులా । ధారమయ్యె
క్రమముగా నివ్వి ప్రబల జ । గత్తునఁ కిఁక
ప్రళయమబ్బకవర్ధిల్లు । పథముగలదె.

పోనిమ్ము! ఏదోయొకవిధంబుగ నాయవస్థను సమర్థించుకొని యుందుమని దాదాపు రెండువత్సరంబులను-డియు యీదురాచారసంపన్నుని గృహంబున, జాకిరికత్తెనై యుల్లాసుచుండ యీదుశ్శీలున కిట్టివిపరీతబుద్ధి పుట్టనేల? పుట్టెంబో యిదినీకుఁ దగవుఁ గాదని యెంతప్రాల్మాలిన వీన క వృద్ధవేశ్యాంగన నొకదానిని నాకంటఁగట్టి సుర్క్షితులఁ ప్రబోధింపఁ జేయనేల? చేసెనుబో! దానికిఁగూడ హితముపదేశించితినే! వినకుండెనుబో! యుక్తాయుక్తవిచారణాశూన్యురాలై నన్నిగతిహింసఁబెట్టుటతగవగునా? సుక్షత్రియవంశంబున నంతటి మహారాజునకుఁ గూతునై జన్మించి ఛీట్టచివఱకు

ఉ. నీతియొకింతలేక నతి । నీచతమంబగువృత్తిలో నప
ఖ్యాతిగసంచరించినదు । రాగతురాలికిఁజిక్కినాను యీ

జాతికిఁజాలి ప్రేమయును । సంగతిశూన్యమటంచెఱింగినీ
వీతటి నూరకున్న నిఁక । నెవ్వరుదిక్కగువారు శారదా!

(అంతటవృద్ధవేశ్యప్రవేశించి)

ఏమే! ఇప్పుడయినా నీబుద్ధి మరలినదా లేదా?

శార—ఇప్పుడుగాదు గదా, నీవు వేయిసంవత్సరములు తలక్రిందుగ తపమాచరించినను లొంగుదాననుగాననుకొమ్ము—

వృ—అంతేనా?

శార—ముమ్మాటికిని—

వృ—బాగుగానాలోచించుకొమ్ము— చెడిపోయెదవు.

శార—ఇంతకన్న నేఁ జెడునదేమున్నది?

గీ. బంధుకులుఁగలరనునాశ । వదలిపోయె
తల్లిమృతిఁజెందె తండ్రియు । తపసియయ్యె
అన్నదూరస్థుఁడయ్యె నే । నున్న నేమి
మన్నయిననేమి దిక్కులే । కున్నదాన.

వృ—నీకు దిక్కులేకపోవుటయేమి?

ఉ. చచ్చినవారువత్తురను । సంగతివట్టి దిగాన వానితో
ముచ్చటగాఁజరించిసుఖ । ముఁబడిగాంచుము వానిసంపదల్
హెచ్చు దరిద్రమాస్థితివ । హించిదురంతపుకష్టమందఁగా
నిచ్చవహింతు వేల? విను । మీహిత మోసి పిశాచమా యిఁకన్

శార—అమ్మా! రవంతయేనిచలింపనిన్నాహృదయంబును నేల మరలింపఁజూతువు? మోసకారివై నీతండ్రి నినుఁజూడఁగోరి తీసికొనిరమ్మని నన్ను బంపెనని చెప్పి నమ్మించి యీపురంబునకుఁ దెచ్చి తనయింటఁ జాకిరికి తెగనుంచుకొని యీగతిని కామవ్యధకు లోనగుటఁ దగవా? చూడు—

గీ. క్షత్రియకులంబునకుఁ గళం । కంబు బెట్టి
పరసతీమణులను బల్మి । బట్టి చెఱుపఁ
గోరువాఁడౌనె? గలరె యీ । తీరు చేయు
పాతకులు రాచకొలమందు । నీతి లేక

వృద్ధ—ఓసీ చెకలీ! పయంబున నెన్ని బోధించినను వినని నీవంటి మూర్ఖురాలి కిట్టి శిక్షయే ఫలితము సిరి రా మోకాలడ్డు మూర్ఖులుందురా! త్రాగ లేనిపిల్లి బోరగిలఁద్రోసికొన్నటుల గానున్నది నీచందమంతయు; నీకీ శిక్ష చాలదు. నిన్నేమి చేసెదనో చూడుము.

శార—అమ్మా! ఏమి చేసెదవు?

గీ. కొట్టెదవు తిట్టెదవు బల్మి । గట్టి వాత
పెట్టెదవు అంతమాత్రాన । విబుధలోక
మునకు మచ్చను గల్పింప । మూర్ఖురాల
నగుచు లొంగుదునే యట్టి । యధమునకిఁక.

(అంతఁ గ్రూరవర్మ ప్రవేశించి)

ఏమే! వదరుచున్నావు? అధమునకు లొంగుదునా, అనియా! లొంగవా? లొంగవా! మదీయ బాహుబలశౌర్యంబుల నెఱుంగక నింతగా రేగుచుంటివి. నిన్ను లొంగఁదీయుట నాకొక లెక్కయా? వినుము!

గీ. పోని యేటికి నేనాఁటి । కేని నీవు
మారదా డెందమని పూన్కి । మాని యింత
దనుక నూరట జెందిన । దానికీవు
క్రోధ మెక్కించుచున్నావు । కుటిలురాల.

గీ. పెట్టరానట్టి బాధలఁ । బెట్టి గట్టి
పట్టుబట్టి మనోరథం । బెట్టు లేని

దీర్చికొనకున్న నాదగు । తెలివితేట
లేల? నాదుపవిత్రావనం । కేలఁ జూడు.

గీ. అన్ని విధములఁదగియుంటి । వనుచు నెంచి
దుర్భరంబగుదుస్స్థితిఁ । ద్రోడనుంటి
వంచఁదలపోసి యెటులేని । మంచిదశకుఁ
దెత్తుమని జాలివహియించి । మెత్తదనము
జూపనిర్లక్ష్యమాయింత । పాపురాల.

గీ. దిక్కులేనట్టి దానవై । విక్కడ నెవఁ
డడ్డముగవచ్చు నా పవిత్రా । పాతివ్రతము
జూపుచుండఁగఁ గాన నో । పాపి! యేల
నంతదూరము దాక వ్రా । దంతరమును
మార్చుకొని యింకనేని నా । మాట వినుము 13

కమాచు—రూపకం

గార హా! హా! ఎంతమోసమాయెను-హరిహరి నేనేమి సేతు।
మోహితుఁడై వచ్చెదు నీ-మూర్ఖ నెటుల గెడపెదవో ॥హా॥
గార దుర్నించెదనంచును నను బెద-రించుచుఁగారులు ప్రేలుచు।
వంచనగతిఁ జూడసాగె-పాలింపఁగ రాఁగ దయ్యా ॥హా॥
గ్రార నారీమణి మొండితనము-నాకడ నాపాగుట యే।
తీరునదైవమునను బాధించునెకనుగొనెదఁగాక
ర పరవనితలసాంగత్యము-వాంఛించుట పాతకమని।
భావమునదలంచలేక-పొల్పడితి వెఱ్ఱిప్రకృతికిటు॥
గ్రిర పాపము పుణ్యమునిను-బల్వంతపరచియైనహృదయ॥
తాపముఁదీర్చుకొనెద నీ.తాత యెవడడ్డము వచ్చునో॥

ర—అయ్యా! నాకీకష్టములు కష్టములుగావు నేనుత్తమకులకన్యకను
అవివాహితను; మోహంబునఁ దెచ్చితివి. వష్టిలాడువ నిర్బంధిం

చుట నీకు ధర్మముగాదు. పరసతులపై మాతృభావము జూపవలయునని మనయార్యధర్మంబు లుద్ఘోషించుచున్నవి. అట్టి ధర్మవిరుద్ధకార్యంబు లాచరించి యిహపరంబుల కేలఁ జెడెదవు? నీవా, వివాహితుఁడవు. సిరిసంపదలుగలవాఁడవు. నీసతీమణిని పరు లిటులనే బాధించినచో నీకెంతనొప్పిగనుండును! ప్రపంచంబున మానవులమై జన్మించినందులకు సత్క్రియాచరణులమై యశశ్చంద్రికలు నలుదిక్కుల విడంబించులాగున జూడవలయునుగాని,

గీ. త్రాగుఁబోతుదనంబు జూ। దమును పరస
తీమణుల సంగ్రహించుట। తీవ్రకోప
మునఁబరులహింసఁబెట్టుట। యనుబొనర్చి
క్రూరుఁడనులోకనిందలఁ। గోరఁదగునె 14

అట్టి పాపకర్ముల దండింపఁబైన దండధరుండుగలండని భయంబందవలదా? భగవంతునకు వెరువవలదా? మఱియు;

గీ. నీపయిని ప్రేమమూ లేదు। నిన్నుగూడి
సుఖములందఁగమదికిఁదోఁ। చుటయు లేదు
అట్టి యనురాగమే లేని। యట్టిదాని
నెందులకు బాధపెట్టెద। వీవు చెపుమ. 15

అంతియేకాక నన్నాయని బిలుచుదానిపై భ్రాంతిజెందుట యుక్తముగాదు. లోకమున నెవ్వరేని తమసోదరీమణులపై మరులుగొనినవారు గలరా? అట్టిదురాశావేశులగతి యేమైనదో మనకెందఱి చారిత్రములు ప్రామాణికములై కన్పట్టుచున్నవి! కాన,

చ. కులము సముద్ధరించుకొను। కోర్కెయొగల్గిన సాటివారిలోఁ
బలఁ దలయెత్తుకై దిరుగు। వాంఛయొగల్గినఁ గీర్తిచంద్రికల్
నిలుపుకొనంగ నెంచిన మ। నీషుల మెప్పులనందఁగోరినన్
దలఁపకు నిట్టి దుష్క్రియలఁ। దాల్పుము నీతివివేకమున్ మదిన్

క్రూర — నీపాటిహితంబులు నాకుఁ దెలియకఁ గాదు! నీవు కన్యకామణి వనియే నిన్నుఁ గామించితి. పురుషులకు బహుభార్యలను బడయుట నూతనముగాదు. నేను ప్రథముఁడనుగాను. నీమూర్ఖతను గాంచియే నీకిట్టిశిక్ష విధింపవలసివచ్చినది. నీవు క్షత్రియకాంతవైనను నీపట్టుదలను మాన్పించవలెననియే నన్ను జేఁబట్టునట్టులొనర్పవలయుననియే.

సీ. వేశ్యకటులొప్పగించి ని । విధము మీరు
యత్నములొనర్చుమని చెప్పి । యటులవినక
పోదువేనియుఁ దగినట్లు । బుద్ధిజెప్పి
కోర్కెదీర్చుమటంచును । గోరనయ్యె.

శార — ధర్మ్యవ్యతిరిక్తకార్య మొనర్చుటకు నామానసం బంగీకరించనప్పుడు నివెవ్వరికొప్పగించిన నేమి? ఎట్టికఠినదండనల విధించిన నేమి? అంతమాత్రంబున నే మానసంబు భరించు నను కొంటివా!

గీ. క్షత్రియకులాంగనను అందు । కన్యకామ
ణిని యభంబుశుభంబెఱుఁ । గనిపవిత్ర
రాల నన్నిట్లు వేఁడఁగా । రాదటన్న
వినవు నీమానసముమార్చు । కొనవదేమి?

గీ. దీననై యొంటిగా నిట । దిక్కులేక
యున్నదానఁ నటంచు నే । నెన్నిగతులఁ
దిప్పలను బెట్టినను గాని । ముప్పులేదు
పైన దైవంబు లేడె గా । పాడరాడె.

గీ. పాపచరితులు బొనరించు । పనులవెంత
కాలమో నిల్వనేర వి । క్కలియుగమున

5

పాపమే నాటికైనియు బిడ్డలగుచు
ధర్మమే నిల్చు నాచంద్ర తారకముగల!

క్రూర—ఓసీ! వేశ్యమాతా! దీని యాగడము మఱింత హెచ్చైనది. దీనికిఁదగు ప్రాయశ్చిత్తమొనర్చి మన్మనోరథమీడేర్చుకొను తెరువాలోచింతము. నావెంటరమ్ము (శారదతో) ఓమూర్ఖురాలా! నీకు వినాశకాల మాసన్నమగుటఁ బట్టియే మామాటలు నిచెవులదూరకున్నయవి. నీకర్మంబున కెవ్వ రేమిచేయఁగలరు? అనుభవింపుము. నీయంతటనీవు పశ్చాత్తప్తురాలవై క్షమాపణ వేడుకొనునంతదనుక నీకిదియేశిక్ష. (వెడలును. వేశ్యమాతకూడ వెంటఁబోవును.)

శార—(స్వగతము) ఈదురాత్ము లెంత బాధించినను కలుషంబగు వారి కథంబుదాక్షిణ్యమనియే వారియభిప్రాయముగాఁబోలు. ఓదయామయా! పరాత్పరా! సకలంబునకును నీవే సాక్షిభూతుండవుగదా, నావిషయంబునఁ బాపపుణ్యవిమర్శనం బొనర్చి న్యాయంబుఁ బ్రసాదింపనశక్తుండవా?

మోహన—ఏకతాళం

ఈశ్వర నీదయ కెదురుచూచుచునుంటి ఏలాబాగుచేసినన్।
జననీజనకులనీపో దరునీగోలుపోయి వనటఁబొందుచునిట్టు ॥ఈ॥
క్రూరుఁడుజంకూగొంకును లేకనన్ను నయీ వంచన పాలైతి నీ
తీరుఁ బోధింప దిక్కేదినీకన్న ॥నీ॥

సీ. అలనాఁడు రచ్చలో వలవార్తయైవిల
పించు ద్రౌపదిని రక్షించినావు

పలువిధబాధల బడుచుండు వేడిన
ప్రహ్లాదునట్లు గా పాడినావు
కరిమకరికిఁ జిక్కి గాసిలి ప్రార్థింప
నురువుగాఁ బరువెత్తి ప్రోచినావు
దనుజులఁ బరిమార్చి మునిసంఘమును బ్రోచి
మించినకీర్తి గడించినావు

గీ. అనదనై యున్నవాఁడను దయ్యాలకించి
క్రించుదనమునుమాని రక్షించకున్న
నున్నదే నీదుబిరుదంబు లన్ని నీవ
చేసినఘనంబులు వులిక్కె వాసుదేవ.

కాన రమ్ము. ఆదరంబున నామొఱాలించి రక్షింపుము. ఈనీచకులజారాలు పెట్టుచున్న బాధలకుఁ దాళలేక నిరాహారంబులకు మోమువాచి యహర్నిశలును నీవే శరణ్యమని వేడుకొనుచున్న నన్నుద్ధరింపుము.

(అంతఁ గీర్తివర్మ ప్రవేశించును.)

ఎక్కడిదీ యార్తధ్వని! కంఠస్వరమును బట్టి చూడ నాఁడుది యెవ్వరో ఆర్తయై పలవించుచున్నట్లు లున్నయది. (అటునిటుఁ జూచి) ఓ కాంతా శిరోరత్నమా!

గీ. ఏడ్చెదీయారతి నీనామ మేది పతి యె
వండు చీఁకటిగొట్టువం దుండి యిటుల
బొగులఁగల మేమి నీమది దిగులువిడి
పలుకు దేని సహాయంబు సలుపువాఁడ.

శార.—ఆర్యా! తామెవ్వరో మహాపురుషునివలెఁ దోఁచుచున్నవారు మీ రెవ్వరైననేమి గాని నావృత్తాంతంబు వినుఁడు. మీమాట వింటకుఁ దోఁచిన సహాయంబొనర్పుఁడు.

గీ. తండ్రి విక్రమవర్మ నా । తల్లి సత్య
వతి నివాసము శాహు । బలపురంబు
తల్లి మృతిఁ జెందెనాదగు । తండ్రి కాన
నంబునఁ దపస్సుచేయుచు । న్నాఁడు దేవ !

గీ. రాజ్యము హరించెఁ బరులు, బై । రాగులమయి
బిచ్చమెత్తుచుఁ గాలంబు । బుచ్చుచును స
హోదరుఁడు నేనున్నన్ గూడి । యుండఁ గ్రూర
వర్మయే తెంచె మాదు ని । వాసమునకు.

గీ. వచ్చి మాయన్న లేనట్టి । వార్త నెఱిఁగి
చూడఁగాఁగోరి తండ్రి హా । త్రోడ వెంటఁ
బెట్టుకొని రమ్మనెనటంచు । నొట్టు బెట్టు
కొని వచించుచు నను త్రోడు । కొనుచు వచ్చె.

ఎంతదూరము నడచినను నాతండ్రిజాడయే గానరాదయ్యె. "ఈపురంబున కెట్టులెట్టులోఁ జేర్చి నీతండ్రి గాన్పించలే దేమిచేయుదునని వచించి తనయింటఁ జాకిరీకత్తియగా నుంచెను. ఇట్టులుండనుండ నొక్కనాఁడీ క్రూరవర్మ దన్ను జేపట్టుమని నిర్బంధింప నేనొల్లమి నన్నొక్కవేశ్యమాతవశంబొనర్చి సామదానభేదదండోపాయంబుల నన్నులోబఱచుమని చెప్పినంత నావృద్ధవేశ్యాంగన యెన్నియో దుర్బోధనల నొనర్చి పలు తెఱంగుల హింసించెను. క్షత్రియవంశంబున జన్మించిన దాననగుట బూతులజాతియగు నీవేశ్యల యింట భుజించుటకు మనంబొప్పమియు నాకుఁ గల్గిన మహాపదలొక్కటొక్కటిగఁ దలంపునకువచ్చి గర్భనిర్భేద్యమగు విచారము పొంగ నా నిద్దుర నశించుటయు నారమామనోహరుని తలంచుకొనుచు నాకొఱకు నేను గానరామి యడలుచున్న నాసహోదరుని గూర్చి తల్లడిల్లుచు కష్టపరంపరలపాలై యారీతి

బాహుప్రచండ జాలిమాలి, నీతి విడచి, కరుణలేక, ధర్మవిమూఢులై, పాపభీతిని బడచి యుత్తెఱంగున చీకటికొట్టునఁ బడవైచి తాళముపై చి పోయిరి. ఈవిధముగానైనఁ గృశించి కృశించి ప్రాణముం బాయుదు మనుకొన్నను;

గీ. అనుదినంబును వచ్చి వ న్ననఁగరాని
భాషణములాడి, విపరీత భయము పెట్టి
పాడిచెదము చంపెదమటంచు మూర్ఖులు పొన
రించు చెయ్దము లేమి వ చించుదాన.

కీర్తి— హా! ఎంతటి యాపద సంభవించినది! (తలయూచి) సరే.
కానిమ్ము. ఓమానవతీలలామా!

గీ. స్వకులధర్మంబులను బూని పాలొనర్చి
కాంతలకు జెప్పఁబూనును రంతకులెవ
రేని వర్తిల్లరే ధాత్రి లోనఁ గాన
భీతివిడనాడి నీవు నా వెంటరమ్ము.

ఇదె తలుపును బద్దలుచేయుచుంటిని (తల్పువిఱుగదన్నును)

శార— (ఈవలకువచ్చి) మహాత్మా! ఈయాపదనుండి తొలంగించిన
మీకు నేనేమి ప్రత్యుపకార మొనర్పఁగలను?

కీర్తి— సతీమణీ!

గీ. ధరఁ బరోపకారార్థమి దంశరీర
మనెడునార్యోక్తిఁగాపాడు వాఁడె వాఁడు
ప్రత్యుపకృతి బొందగా వలెనటంచు
వాంఛతోఁ బరులకు సాయ పడునె చెపుము.

అదియుఁగాక నేనొనర్చినది యేమంతమహాద్భుతకార్యమని ప్రత్యుప కారమును బొందెదను? చూడు,

గీ. దీనసంరక్షణంబును । దేశరక్ష
ణంబు కులధర్మసంరక్ష । ణంబు క్షత్రి
యాన్వయమునకు ముఖ్యకా । ర్యంబులగుట
నిలుపుకొంటిని కులధర్మ । ములఁ బడంతి.

నాయొనర్పవలసిన ధర్మంబింకను బూర్తియే కాలేదుగదా!

శార — మహానుభావా? ఇంకేమికలదు ? కారాగారవిముక్తురాలినిగా నొనర్చితిరిగదా!

కీర్తి — భామాశిరోరత్నమా! ఉన్నదంతయు ముందే గలదు:— వినుము.

గీ. స్వకులకాంతగదా యన్న । జాలిలేక
పాపకృత్యంబుగద యన్న । భయములేక
శిష్టులేమందురో యన్న । సిగ్గులేక
చెనటి యైనట్టివాని మా । ర్జింపఁదగునె?

గీ. ఇట్టి దుష్టుని విడనాడు । టేసి యింక
నిట్టికృత్యంబు లెన్ని చే । యించువాఁడొ
ధగధగల్ గొల్పు నాదు శ । స్త్రమున వాని
మస్తకంబును గూల్పక । మానఁగలనె.

గీ. గర్భనిర్భేదకంబగుఁ । గాదె యిట్టి
క్రూరకృత్యంబులఁదలంచ । కొన్నయపుడు
యిపుడునా దేహముసఁ గ్రోధ । మినుమడించి
[illegible]ఁదరించుచున్నది శిక్షింప వాని.

శానవోయబాలా! యిటువినుము.

గీ. ఏను క్షత్రియకులజుఁడ । నేనిశౌర్య
వంతుఁడనయేనిధర్మప్ర । వర్తకుండ

నేని కేశటిలోపల । వాని ద్రుంచి
ధర్మమును నిల్పుకొందు కాం । తాలలామ.

అప్పటికి నావిధికృత్యము నెరవేరినట్లు—

శార—ఆర్యా! ఈకాంతకై తామేల యింతటిశ్రద్ధవహించి కష్టపడవలయును! అద్దురాత్మునితోఁ బగ యేలఁ బూనవలయును.

కీర్తి—వింతమాటంటివి. ఆదురాత్ముని పగ యేలయనియా?

గీ. కత్తినిటు చేతఁబట్టియు । న్మత్తులగుచు
పాపకృత్యంబులొనరించు । వారితలల
నెగురవేయక విడిచెద । నేని నాదు
క్షాత్రమేటికి నాజన్మ । సఫలమేది.

ఓకాంతా!—మనమింకను మాటాడవలసిన సంగతులున్నచో నావలఁ జూచుకొనవచ్చును. ముందిటనుండిపోవుట యుక్తము. బయలుదేరుము.

శార—చిత్తము. (తనలో) ఇమ్మహానుభావుని జూచినప్పటినుండియు, నాహృదయంబునఁ బ్రేమబీజమంకురించుచున్నది. ఈపుణ్యుడు నాకొనర్చినయుపకారమునకుఁబ్రత్యుపకృతిగ నాఁ శరీరమును గానుకగా సమర్పించి ధన్యురాలనౌదునుగాక!

(ఇరువురును నిష్క్రమించుచున్నారు)

శ్రీ

శారదావిజయము.

చతుర్థాంకము.

ప్రవేశము:—మాధవవర్మ:—

ఆహా! క్రూరాత్మురాలు మేనయత్త యెంతకట్టడి కార్యమునకుఁ బూనుకొన్నయది.

గీ. బంధుగుణటంచుఁ దలఁపక । పాపభీతి
వదలి కాఠిన్యమునుబూని । వదలుఁడితని
నట్టనడిసంద్రమందని । నావికులకుఁ
జెప్పఁబంపించె భటులకు । నొప్పగించి.

ఆయుర్దాయమున్నంతదనుక నెవ్వారెన్నికష్టంబులఁ బెట్టినను ప్రాణములుపోవుగదా! ఆమెకునాయందింత యసూయజనించుటకు నేనొనర్చిన పాతకకార్యమేమియును లేదే? విద్యాబుద్ధులుగల మటయందు నేను ముందంజవేయుచుంటినని గాఁగదా, ఆమెకు నాపైఁ గోపము! దానికి నేనా ఉత్తరవాదిని?

మ. తనపుత్రుండవివేకి యేటఁగత । విద్యాబుద్ధులందారితే
రనుసామర్థ్యముఁగాక పోవు నణుమా । త్రంబేనిహృత్ప్రీతినీ

నను నేఁబూని యెఱుంగనట్టి యెడనీ క్షుద్రప్రియుల్ బానుపే
లనునా మామయె యున్న యింటికడ నీలాగుల్ ప్రవర్తించునే.

ఇందా మెదోసమావంతయును లేను. ఊరక పిచ్చివాఁడనై వాపోయె దనుగాని.

గీ. ప్రేవుచుట్టమె మేనత్త ప్రేమె మామ
కెట్టులుండును నామీఁద బెట్టు చుట్ట
మగుట యేమనుకొందునో యనుచు మామ
యేమనునోయంచుఁ దాల్మివహించెనెటులొ.

అవును. నేను జీవించియున్నచో నావిద్యాప్రావీణ్యంబునఁ దనకుమారునిమించిపోవుదుననియు! కీర్తివంతుఁడనగుదు ననియు నీర్ష్య పుట్టినఁ బుట్టవచ్చును. కాని!

గీ. తనగృహంబుననుండ వద్దనివచించె
నేనియేమీఁదకోఁపోయి యెటులొ బ్రతుకు
దెఱువుఁజూచుక జీవింతు కరుణమాలి
ప్రాణములఁదీయఁబంపు లాభంబదేమి.

నాయీవార్తనిని నామేనమామ యెంత తల్లడిల్లుచున్నవాఁడో? గదా! ఆనాఁడు నన్నాయవస్థలోఁ జూచి యాదరించి, తనయింటికిఁ దోడ్తెచ్చిననాటనుండియు.

గీ. పరుషవాక్యమొక్కండేనిఁ బలికియెఱుఁగఁ
డెన్నఁడునుకోపమును వహియించలేదు
కొఱతయేద్దానియందుఁ జేకూర్చలేదు
ప్రేవుచుట్టముఁజూపించు ప్రేమమిదియ.

తే.గీ. మెత్తుమానవమూఢులు చదువు దమ బాల్యవయసంబు
కాలమునం దనుచు నెయ్యద్దురు బుద్ధిలేక
ఎపుడు పోవు పిశాచము చింతలో గోర
చూపు చూపించెదరు పెట్టు చుట్టములిల.

ఎట్టులెట్టులో మా మేనయత్త ప్రయత్నంబులు భగ్నములై పోయినవి కదా! ఈపురంబుం జేరితి ఇచట బలుసాకేనియు నేఱుకొని తిని ప్రాణములం గాపాడుకొన వచ్చును. ఈపురమహాత్మ్యమేమి యో గాని చాలవిచిత్రముగం దోంచుచున్నయది. (అటునిటుం జూచి) ఎవ్వరో వచ్చుచున్నట్టులున్నయది. వీనితోడం బ్రసంగించి యీ పురవిశేషంబు లరయుదుంగాక!

రాచభ—(ప్రవేశించి) ఈతండెవ్వఁడోగాని యొకరాకామరునివలెంగా న్పించుచున్నాఁడు. ఈపురంబున నెవ్వరు ప్రవేశించినను వారివృత్తాంతములుగూఢముగా విచారించుచుండుమని మా క్రొత్తరాజుగారియాజ్ఞ (ప్రకాశముగా) అయ్యా! యీ మాది యేయూరు!

మాధ—ప్రస్తుతమిచ్చటనే.

రాచభ—ఇచటకు నూతనముగావచ్చినట్టులున్నయదే.

మాధ—అవును.

రాచభ—ఎచ్చటనుండి

మాధ—శ్రీరామనగరమునుండి

రాచభ—ఎందులకు?

మాధ—ఉదరపోషణార్థమై

రాచభ—అనఁగానుద్యోగముసంపాదించుకొనుటకన్నమాట.

మాధ—అవును కాని యిచటరాజెవరు? వారిప్రభుత్వమెట్టులున్నయది? నాకిటనేదియొకయుద్యోగము దొరకఁగలదా?

రాచభ—ఇచ్చటిరాజు క్రొత్తవాఁడు. శాసనములన్నియుఁ జాలకఠినము
లు. నీవంటివానికిఁ దగిన యుద్యోగము లిచ్చుటనున్నట్లు లేమి
యుఁదోఁచుట లేదు.

మాధ—క్రొత్తవాఁడా మీప్రభువు? వానినామధేయము.

రాచభ—విక్రమవర్మయఁట.

మాధ—(తనలో) విక్రమవర్మయనగా నాతండ్రియా యేమి చెపుమా?
నాతండ్రి యేయైనచో శాసనంబులతికఠినములుగ నుండనేల?

గీ. సద్గుణంబులప్రోవు విశేషశీలహృదయుఁ
డార్తజనరక్షకుండు న్యాయపరిదీప
కుండు నాతండ్రిగద యిట్టి యుండినట్టి
కఠినుఁడెవ్వఁడో నాతండ్రి గాఁడు కాఁడు.

మాధ—నూతనప్రభువనఁగా నీయనకీరాజ్యపదవి లభించి యెంతకా
లమైనదో? ఎట్లులభించినదో సవిస్తరంబుగఁ దెలిపెదవా?

రాజభ—అయ్యా! అట్టిరహస్యంబులఁ దెలుపుట రాజశాసనంబులకు
విరుద్ధంబయ్యును నీపై నాకుఁ గూడమిన ప్రేమచేఁ దెల్పెదను నా
కర్ణింపుము. విక్రమవర్మకు భార్య లేదు. కొండొకప్పుడు రా
జ్యమేలినవాఁడటఁగాని దైవవిధివలన నారాజ్యంబునుగోల్పోయి
తనకుమారుని, కొమార్తెను నచ్చటనే విడచి తపంబులకై యర
ణ్యములకరిగినంత నచ్చటొక క్రాగుఁబోతు సాయసునివృత్తిలభిం
చఁ దానుగూడనట్టి దురభ్యాసంబునకులోనై తపోభగ్నుఁడై
కొండొకకారణంబున రాజదండనవిధింపఁబడి యేవోయి
కగొప్పయుత్సవసందర్భమున నేరస్థులందరితోఁ గూడ విడుదల
శాఁబడిరి. ఆకాలముననే మారాజుగారు మరణించినందున
మంత్రిసత్తముఁడొక యేనుఁగు తొండంబునకొక పూలహారము
నలంకరించి యాపూలహారమెవ్వరి మెడలోఁ వేయునో వారికీరా

జ్యపదవినొసంగునటుల నియమమేర్పఱుప నా యేనుఁ గాపూలహారము నీవిక్రమవర్మ మెడలోవైచెనట. తత్కారణంబున వీనికీరాజ్యంబు లభించినది. ఎంతయో కాలముగా లేదు.

మాధ—ఓయీ! అట్టి నియమమేర్పఱచిన యమాత్య శేఖరుఁడున్నాఁడా?

రాజభ—ఆతఁడుండిన పరిపాలన మిట్లేలయుండును? తనకు రాజ్యపదవి లభించినతోడనే యాయమాత్యుని వదలించి తనకు సురాపాన మలవాటుపఱచిన వానికిఁ బ్రధానమంత్రిత్వమిచ్చె. తత్కారణముచేత యీపురం బీగతినున్నయది. చూఁడుఁడు. మా రాజశాసనములు!

మ. సురఁ ద్రాగంగ నెవండ యేని మదినీ సుఖ జెందినఁ బెద్దలం
దఱుఁ బూర్వఁ బదిదోసమంచనిన శా స్త్రంబుల్ వ్రిబోధించినఁ
బరనారీమణులెవ్వరైననుఁ సరే బంధించితోడైచ్చి భూ
వరుసాన్నిధ్యముఁ జేర్పకుండిననుఁ జీ వంబుండ దెవ్వారికిన్.

మాధ—(తనలో) ఈకూ్రరశాసనములఁ గల్పించి జనాళిని పీల్చిపిప్పి చేయుచున్నవాఁడు నాతండ్రియే గదా! ఛీ! ఇట్టిఛండాలుని రాజ్యంబుననిఁక నిలువరాదు. అయ్యో! తండ్రియే! తండ్రియైన నేమి? మరి యెవ్వరైననేమి?

గీ. మానమభిమానమునువీడి దానధర్మ
సంగతులనాశ మొనరించి సత్యనియతి
వదలి యీరీతి మందుఁడై బ్రిదుకువాని
మొగముఁ జూచుటఁ బాతక మగునుగాదె.

గీ. భారతావని జనియించి ప్రాణినుకుల!
ననుసరింపకే దుష్ట కృ త్యములొనర్చు!

చేటులను బట్టి వేగ శిక్షింపఁదగును
గాని, విడచిన కలుగదే హాని ప్రజకు.

ఇట్టి పరమపాతకచరిత్రుని చూడఁగఁబోవుట యుక్తముగాదు. కావున నే క్రియనైనఁజూచి యిదినీకుఁ దగదని మందలించి నీతివంతునిగావింపఁబ్రయత్నింతును. వినకుండెనా! – చేయవలసినపని చేసి క్షత్రియకులంబునకు వన్నెఁదెచ్చి ధర్మంబుఁబ్రతిష్ఠించెదఁగాక. (ప్రకాశముగా) ఓయీ! మీరాజుగారిని సందర్శించి పోయెదను

రాజభ—ఆర్యా! ఆమహానుభావునితోఁ బ్రవర్తించునపుడు తగిన జాగ్రత్తగా నుండవలయునుజుమా!

మాధ—అట్లనే. రాజ సందర్శనంబున కిది సమయమేనా?

రాజభ—(ప్రొద్దువంకఁజూచి) ఆహా! ఇప్పుడు సమయముగనే యున్నది.

మాధ—అట్లయినచోఁ గాలాతిక్రమంబేల? నీవు నీపనిమీఁదఁబొమ్ము. నేనును పెండలకడ రాజ సందర్శనార్థమై పోయెద.

(ఇరువురునిష్క్రమింతురు)

శ్రీ

శారదా విజయము.

పంచమాంకము:—

ప్రవేశము:—(సారాయముపాత్రతో విక్రమవర్మ, మాధవవర్మ).

మాధ—తండ్రీ! మీరిట్లు నన్నుఁ బ్రేరేపించుట పొత్తుగాఁ దగనిపని సుమీ!

విక్ర—దానిమహాత్మ్య మెఱుఁగ లేక యిట్లాడుచుంటివిగాని.

మాధ.- దానిమహాత్మ్యప్రబోధము గూడ నెందులకు లెండు. పరమ పావనమగు సుక్షత్రియ వంశంబునఁబుట్టి భారతీయుల మనిపించుకొని తిరుగుచు నాత్మగౌరవమును విసర్జించి, మానాభిమానంబులఁ బరిత్యజించి, పలువురకు బుద్ధిఁ జెప్పఁదగిన మనమే యిట్టి కట్టడి కార్యంబులకు నడుముఁగట్టుకొని సిద్ధపడుచుండ నింకఁ దక్కుఁగలవారల గతియేమి? చూడుడు పురంబంతయు నెట్టులున్నదో!

సీ. ఏపరికిఁజూచిన నేని సురాపాన
చిత్తులై దుష్కృతుల్ చేయుచుండ్రి
ఏవంకఁ దిలకించి నేని వేశ్యాంగనల్
సుజనులఁ జెఱుపంగఁ జూచుచుండ్రి

నెదక వీక్షించె నని చోరులు పాంథ
కోటినిబల్మిని గొట్టుచుండెడిరి
వెలంకిఁగనుగొన్న యేనిమాంసపురాసు
లనుబెట్టుకుని యమ్ము కొనుచునుండిరి

గీ. యిట్టి విపరీత కార్యము లెట్టుజరుగు
చున్నవోచూచి యెటులోర్చు చున్నవారో
ఆర్యధర్మంబు లెటుపాయె నయెనొతండ్రి
యింతఘోరముజూచి స హించుటెట్లు.

విక్రి—అటుల రాజశాసనంబు లేర్పర్చఁబడినవి. రాజచట్ట విరుద్ధంబుగ ప్రవర్తించినవారు శిక్షార్హు లగుదురు. కన్న పుత్రిండవగుటచేతఁ దెలియక నీవట్టులాడుట విని యూరకుండనయ్యెఁగాని పరులకట్లు పలుక వీలు లేదు.

మాంధ—అట్లనే యగుఁగాక! నన్ని కార్యమునకుఁ బుఁగొల్ప నేల ?

గీ. విబుధులిదిగూడదంచు వే విధులఁబల్కి
తగిన శాస్త్రంబులరచించి ధర్మముప్ర
తిష్ఠనొనరింప వాటిని ద్వేషబుద్ధి
జూచి యీరీతివర్తిల్లఁ జూడనేల?

ధర్మశాస్త్రవిచారణ మటుండనిందు.

గీ. నాకదిరుచింపదయ్యె యే నాడుగాని
ద్విజవిజూచియెటుగ న ద్దాననేల
కట్టి బలపంతముగఁ దాగ వలెనటంచు
గట్టిగా నొక్కి చెప్పెదు కన్నతండ్రి

విక్రి—లోకాచారమెఱుంగక మాట్లాడుచున్నావు కాని,

గీ॥ రోవెలందుల యిండ్లకుఁ బోవునపుడు
తమ్ములమొసంగు మిగుల ప్రేమమ్ముతోడ
కాపులిండ్లను గరణాలు కాలువెట్ట
నగ్గియుఁ బుగాకునిచ్చు మర్యాదకొఱకు.

అట్లనే వారివారి యాచారంబుల ననుసరించి వచ్చినవారల మర్యాదఁజేయుట విధాయకంబగుటచేసి నావిధి నేనొనర్చుకొనవలెంగదా! గౌరవపూర్వకంబుగ నొసంగిన దెట్టివస్తువయినను ఆదరించితీరవలెనుగాని తిరస్కరించఁగూడదు. అట్లు తిరస్కారభావము జూపినచో మనంబున కెంతయో ఆందోళనము కలుగును. మనస్సున కానందములేని జన్మము నిరర్థకంబు. ఆనందమునకు మించిన వస్తువు ప్రపంచంబున వేఱొండులేదు. అట్టి యమూల్యమైనట్టి యానందం బనుభవించుటకుఁ బ్రథమసోపానము సురాపానమేసుమా!

మాధ—తండ్రీ! ఈధర్మోపదేశము మున్నెన్నఁడును నాకొనర్చియుండరైతిరే!

విక్రి—నేనుగూడ మొన్న మొన్న నేగదా దీనిపరమార్థమెఱింగినది?

మాధ—ఎవ్వరివలన?

విక్రి—ఎవ్వరివల్లనైన నేమి?

మాధ—ఇయ్యది సేవించినవారికి, ముక్తిచేకూఱునని యే మీయభిప్రాయమా?

విక్రి—ఆహా! నాసిద్ధాంతమంతియే!

మాధ—అంతియేగాని ధర్మాధర్మవిచక్షణ మక్కఱయే లేదన్నమాట.

విక్రి—ఏ కాలమునకేది యానందసాగరమున నోలలాడఁ జేయునో అది యేధర్మము. 'దానిని మించిన ధర్మము మఱిలేదు.

మాధ—తండ్రీ! ఆనందమనుభవించుట టులఁగాదు.

గీ, ప్రకృతివీక్షించి యానంద మొందఁగవచ్చు
హరికథలవిని యానంద మొందవచ్చు
పరులకుపకృతి నానంద మొందఁగవచ్చు
అర్థములనుగూర్చి యానంద మొందవచ్చు.

మఱియు పరిజనసౌఖ్యమే తనసౌఖ్యముగా భావించి స్వీయ గౌరవము నిల్పుకొని; యాత్మలాభపరాయణత్వమును బాఱఁద్రోలి సత్క్రియాచరణదక్షులై శాశ్వతానందపదవిని బొందవచ్చునుగాని తాము చెప్పిన యానందంబు క్షణకాలానందము. పరమానసవ్యాకరము. నిందాకరము. సజ్జనదూష్యంబు. ఇహపరసౌఖ్యవిరుద్ధప్రవర్తనంబు. దైవశిక్షణాపాత్రంబు. అట్టి తుచ్ఛసౌఖ్యంబుల కాశించుట పరమమూర్ఖంబు. చిన్నవాఁడనై తమమాటలలక్ష్యింపక నెదురాడుచుంటినని నాపైఁగినియకుఁడు.

విశ్వ—నిన్నట్టు లధమదశయందు పడివచ్చితిఁగదా! దైవవశముచేతఁ జాలకాలమునకు నిన్నుఁ జూడఁగంటినిగదా యన్నగౌరవభరంబున నామాట నిరాదరింపవని యెంచి యెంత ప్రార్థించుచున్నను నాహితంబు నీవీనులకెక్కకున్నయదే నాదుగురువువలన దీని మాహాత్మ్యముఁ దెలిపించెద నప్పుడైన నంగీకరించుము.

మాధ—నాకన్నుల కమ్మహనీయుని నేల గానఁబఱచెదవు, నాజన్మ మెందులకపవిత్రపఱచెదవు. నన్నేల నిర్బంధింతువు. ఇహపరంబుల కేలఁ జెరతువు. కులధర్మంబులేల నడుగంటఁ జూతువు. నామానంబు నేల వ్యాకులతచేఁ గృశింపఁ జేతువు దైవశిక్షణమునకేల నన్ను పాత్రునిఁగావింతువు. నలువురిచే నేల ఛీ ఛీ యనిపించెదవు. నిన్ను బతిమాలెదను. నీపాదంబులకు మ్రొక్క

దను. నాకిట్టి దురుపదేశ మొనర్పకుము. అధర్మము. అధర్మము. అధర్మము.

విక్ర—కన్నతండ్రి నన్ను చనువుచేత నన్ను నిందించెదవుగాక. సకలసద్గుణవిరాజితుండును, అస్మద్గురూత్తముండునగు నమ్మహానుభావు నిగూడ నధిక్షేపించుచున్నాఁడవు. పూర్వాచారపరాయణులెవ్వరో యెప్పుడో వ్రాసియుంచిన యాపద్ధర్మముల నేకరువుఁ బెట్టుచు మత్కార్యము లధర్మములని నిందించుచున్నావు. మీఁదుమిక్కిలి రాజశాసనంబుల ధిక్కరించుచు వదరుచున్నాఁడవు. దీనిఫలితమేమగునో చూచుకొనుము. ఊరకఁ జెడిపోక నామాటవిని దీనినంగీకరింపుము.

మాధ—తండ్రీ! అధర్మకార్యాచరణతిరస్కృతికి నాకేమిఫలితమఁ గలుగును. ఒకవేళఁ గలుగుఁగాక.

గీ. అపరాత్పరుఁడిది ధర్మ । మనుచుఁ దెలిపి
నిన్ను విశ్వాసమునఁ జూచి । నన్నుఁ బట్టి
ఘోరశిక్షలవిధియించి । కూల్చుఁగాక
నతనితను వాతఁడే కొను । నయ్యతండ్రి.

గీ. ఇది యధర్మ మధర్మమీ । విట్టిపనికి
దిగకుమని యంతరాత్మ బో । ధించుచుండె
గానరానున్న సిలుగుల । కైననోర్తుఁ
గాని యీ కార్యమొనరింపఁ । గలుగఁజాల.

కావున నన్ను వేధింపకుతండ్రీ!

విక్ర—ఏమిరా! నీవుమూర్ఖుఁడవై వదరుచున్నాఁడవు. నీయెడ నింక గాఠిన్యమువహించినగాని ప్రయోజనమున్నటుల గాన్పింపకున్నయదే! మదీయమగుకోర్కె నీవుదీర్పవేని నీహృదయముం

మాతృపశ్చాత్తప్తుఁడవగు నంతదనుక నిన్ను కారాగారబద్ధు
నిగావించెద. చూచుకొనుము.

మాధ—జనకా! ఇంతియేగద.

చ. జనకుఁడవంచు నీహితము । శాస్త్రవిరుద్ధమటంచు మని క్షమా
పణమును వేడి వేవిధులఁ । బల్కిన వీనులఁ జేర్చకుండఁగా
రను నిన్నుఁ జేర్చుచుఁ బలుతె । అంగుల బాధలఁ బెట్టుదంచు ని
కినుక నుజూపె దేలఁ బరి । కించఁడె దైవమునైన న్యాయమున్.

శా. కారాగారమునాకు ప్రాప్తమయ్యెనన్ । కష్టంబులెన్నేని జే
కూర్చన్ జేసిన నాదు ప్రాణములె పై । కొన్నన్ దురాచారముల్
గోరన్ వీనులఁ జేర్ప దేశహితమే । లోనెంచిపాల్గొంది దే
శారిష్టంబులఁ బాఱఁద్రోలుదుగద । య్యా తండ్రీ ముమ్మాటికిన్.

అందులకిప్పుడే బద్ధకంకణుండనై బయలుదేరుచుంటిని—కర్మా
నుభవమును దప్పించుకొనుటకు నాతరముగాదుగదా. రానిమ్ము. రా
నున్న కష్టంబుల నెదుర్కొనియెదఁగాక.

గీ. పాపపుణ్యంబులరయుచుఁ । బరమకరుణఁ
జూపుచు త్రిలోకములనేలు । చుండు వాఁడు
న్యాయమూర్తిగఁ జూచుచు । న్నాఁడు మనదు
చర్యలన్నిఁటి నాతఁడే । సాక్షి మనకు.

విక్ర—అవును. ఆతఁడే సాక్షియై నిన్ను సంరక్షించినప్పుడే చూచెదను.
లెమ్ము. అంతవఱకును నీవు కారాగృహవాస మొనరించుచుం
డుము. ఓరీ! ఎవరురా అక్కడ.

రాజభ—(ప్రవేశించి) దేవా! సెలవు.

విక్ర—వీని చేతులకు నా యెదుట సంకెళులఁదగిలించి తీసికొనిపోయి
మఱల నాయుత్తరువగువఱకును కారాగృహమందుంచుము.

రాజభ—చిత్తము. (పోవును)

మాధ—(తనలో) తండ్రీ! శ్రీమన్నారాయణమూర్తీ!

మ. బ్రతుకాసింపను నాదుకష్టముల సంరక్షింపఁ బ్రార్థింపనే
గతినైనన్ భరతోర్విదుష్టక్రియులం జక్కన్ బెట్టి సన్మార్గశీ
లత, ధర్మంబును న్యాయమున్ నిలిపి యాహ్లాదంబు చేకూర్చి ని
యతినై పుణ్యముఁ జూపవే దెదఁగదయ్యా ధర్మసంరక్షకా.

ఓపరాత్పరా! సకలంబునకు సాక్షిభూతుఁడవై యింతకాలము నుండియు నీధర్మపరాయణత్వమును జూపక యున్నకున్నందులకు నిన్నే మనుకొనవలయును దండ్రీ.

గీ. ధర్మసంస్థాపనార్థమై తండ్రి! నీవ
యవతరించెదవని యార్యులాడుచుండ్రు
అదియె నిజమేని ప్రజపైని హృదినిలుపుము
బిరుదమును నిల్పుకొనుమయ్య వేగకృష్ణ

ఉ. కల్లుదుఱాణముల్ బ్రబలెఁ గార్యము మీఱె కుతంత్రసంగతుల్
వెల్లను నిండె నల్దిశలఁ బాపము హెచ్చయె రోగవెల్లుమీఱన్
కొల్లఁగఁ గొట్టుచుండిరి కనుంగొన నేదెస నేనిగానని
వల్లనె గాని పాపములఁ బ్రిద్దలుగాను హరీ! మహాప్రభో.

రాజభ—(ప్రవేశించి) దేవా! సంకెళులఁ దెచ్చితి.

విక్రి—అట్లయిన చేతులకుఁ దగిలించుము.

రాజభ—(అట్లొనర్చుచుండ)

మాధ—తండ్రీ! అధర్మకార్యమునకుఁ బూనుకొంటివి. దైవభీతివదలి
తివి. న్యాయమును బరిత్యజించితివి. పాపకూపంబునఁ బడిపో
వుచుంటివి. భగవంతునకెంతటి శ్రీమంతులైనను పాపాత్ముల
గుపట్ల దాక్షిణ్యము లేదుసుమా! నివీకట్టికార్యంబును తల

పెట్టుటకుముందు బాగుగానాలోచించుకొనుము. ధర్మప్రతిష్ఠాపనకొఱకు నెట్టికష్టంబులనైన ననుభవించుటకు నేను సిద్ధపడియున్నాఁడనుసుమా! పాపమేనాఁటికైనఁ బటాపంచలగునని నమ్ముము.

విక్రి—ఓరీ సేవకా! నీవింక నీనిసి నాపలుకుఁ గొనిపొమ్ము.

మాధ—ఛీ! నీవు నాకింకెక్కడితండ్రివి. నేనెక్కడ పుత్రుండను! నిమోమిుదిలకించినచో పంచమహాపాతకములుగూడ బుట్టఁగలవు. నీవు రాజువే గావిమ్ము నాకుఁ గొరతనే విధింతువుగాక.

గీ. భారమంతయు శ్రీహరి పైనివైచి
పోవుచున్నాఁడ నీ పాప పుణ్యమతఁడు
సాక్షియై చూచుచున్నాఁడు చక్కఁబెట్టఁ
గలఁడుమనవైరమెల్ల నో తులువ! పలువ!

విక్రి—ఓరీ మూర్ఖా! ఏమిరా పేలుచుంటివి. ఇదె మదీయఖడ్గంబునకు నిన్బలిగావించి నాక్రోధాగ్నిచల్లార్చుకొందును. జాగ్రత్త.

మాధ—ఓరోరీ! అధర్మప్రవర్తకా! వృథాప్రగల్భవాక్యవిశారదా!

గీ. ధర్మమార్గానువర్తి శస్త్రమునుజూచి
భీతిఁగాంచఁడు యిట్టిదుష్కీర్తిపరుల
కలిసివాక్కులె శాపంబులగుచు మార
ణంబుగావించు భూమిభారంబుదీర్చు!

(అనుచుఁ బోవుచున్నంతలో).

విక్రి—(చివాలునలేచి కత్తినెత్తి) ఓరీతుచ్ఛుఁడా! ఏది నీశాపవాక్కు (అని విసరఁబోవఁగత్తి క్రిందఁబడును). ఛీ! ఛీ! ఏమి యపశకునమిది కన్నులేలకో మూసికొనుచున్నవి - (కత్తితీసికొనుటకు వంగుచుండఁగనే త్రాచుబాము కాటువేయును) హా! హా! పా

ము పాము చచ్చితి చచ్చితి. అబ్బా మాటవచ్చుటలేదు- నిలువ జాల-హా-హా-హా-హా-మా-ధ-వా-నా యు-నా—

మాధ—ఏమి? ఏమి?--(దగ్గఱకువచ్చునంతనే)

విక్రి—పాము ముట్టినదితండ్రీ రక్షించుము దుర్మార్గుఁడను ద్రోహిని.

మాధ—అయ్యో ఎంతప్రమాదము సంభవించినది ఏదీ? పామేది (అని వెదకుచుండఁబోయి మఱలఁ బ్రవేశించునంతలోఁ దండ్రి ప్రాణంబులు విడుచును)

మాధ—హా! తండ్రీ నీమూర్ఖపుపట్టును మార్పలేక నకారణముగా దూషించితినే ఎట్టిమహాపరాధ మొనర్చితిని.

చ. కలుషపథంబునై తనకు | గౌరవనాశకరంబునైనత్రా
గుడు కడు దూష్యమన్న విన | కూడనిపల్కులఁబల్కి యాగతిఁ
సిలుగులముంపఁజూడఁగన | చింతితి నీతులనెన్నొగాని నీ
నులబడనీకఁబోవసి ని | న్నుఁ బెనుదుఃఖముఁనందు ముంచితో.

నాయనా! నీకింతటి విపరీతబుద్ధి యేలఁ బుట్టవలెను. నానోటి వెంట నింతటి యువాకులను చవాకులనేల ప్రేలింపవలెను! ఇదంతయును గర్మఫలితముగాక మఱేమితండ్రీ.

గీ. తల్లికై మోము వాచి నీ | తపసువృత్తి
కింతచింతిల్లి చెల్లెలి | కింతయేడ్చి
బిక్షుకుని వేషమున వీధి | వీధ తిరిగి
యట్టులుండక మఱలరా | నానెనారు.

వచ్చితినిబో. మేనయత్త యొసర్చిన యుపకారమేని యక్కఱకు రాక మఱల నేల జీవించితి. జీవించితినిగాఁ బ్రపంచంబున నిక నెచ్చటను పట్టణమె లేనట్టు లిచ్చటికి రానేల? నిన్ను విలోకించనేల! ఇట్టి విపరీతసంభాషణము జరుగనేల? నీవాకట్టడిపా

ము వాతఁ బడనేల? ఓదయామయా! పరాత్పరా! ఇదంతయు
నీవిలాసము గదయ్యా

ఉ. భక్తుఁడు ప్రాణ మొక్కటనంచుఁ బని | బడ్డది చిక్కనురాత్ముఁడంచు నీ
యుక్తినిఁ బన్నినావె మఱి | యుండదె వేఱొకత్రోవ తండ్రి నీ
శక్తి నెవండు దూరఁగల | శక్తుఁడు పాకిని దిక్కు కేసియా
యుక్తినిఁ గూడఁ బన్ని పయి | యుంచుము నాపయి నింక మాధవా

అయ్యో! ఇంక విచారించిన నేమి ప్రయోజనము.

త్రాగు——(చివాలున ప్రవేశించి) ఓరీ! దుర్మార్గుఁడా! నీవేరా! మహా
రాజును వధించితివి.

మాధ——(క్రిందనున్న కత్తిని దూసి)

గీ. తగిన ప్రోత్సాహ మొసఁగించి | తండ్రిగారి
పట్టిమస్థితికిని దెచ్చి | నట్టిపాపి
నటరసింహారి దుర్మతి | యదరిపడకు
నోరు మూయుము మూర్ఖ ని | న్నును వధింతు

గీ. సాధుచరితుని న్యాయవి | చారదక్షు
నిగతికిఁ దెచ్చి కుట్రదో | రీ దురాత్మ
ద్రోహుఁడవు స్నేహితుని | బొడఁగూడి
యిచట నే సుఖపడఁ బోర | యధమచరిత.

(పొడిచి చంపును.)

గీ. ధర్మముమగింటఁ జేసి స | త్యమును బాఱఁ
ద్రోలి న్యాయము వర్జించి | తులువ త్రాగు
బోతువై దనము లంచెట్టికంబు | చేత బ్రదుక
నెంచితివె వారిపేరి వం | చించుచుండి.

గీ. కంటఁబడినట్టి స్త్రీలను గట్టితెచ్చి
బల్మిబాధింతువఁట నావి వరుసలేక
నిట్టిదుర్వృత్తిలోఁ బడి యెంతకాల
మిలను జీవింతు వోరోరి హీనచరిత.

(అని త్రాగుబోతుపై కిఁదఁబడవైచి మీఁదనెక్కి కూర్చొని)

గీ. అస్త్రమిఁ జెడి నీకుఁగ్ష యముఁలు చేఁడు
కలుగఁగా ప్రాణ పుత్రజకు సౌఖ్యముంబునేఁడు
క్షత్రియుఁడొకఁడు క్ష్మాపాల కాలయముని
వలెను సాక్షాత్కరించుట వలన ద్రోహి

(అని గ్రుద్దుచున్నాఁడు)

త్రాగు—అయ్యా! ద్రోహిని క్షమించుఁడు. బుద్ధివచ్చినది. (అని గింజుకొనబోవును)

మాధ—ఓరీపరమదుర్మార్గా.

ఉ. పుట్టినబుద్ధి సిక్కఁకను బుల్లలతోఁడనెగాని పోదు నీ
యట్టిదురాత్మునిన్ విడతు నా ప్రజలెల్లరు గోలపెట్టినా
చుట్టును జేరి మ్రొక్కిరొకో శుంఠవునిన్నిఁక వీడఁజాల నీ
దిట్టతనంబుఁ దీర్తుఁ గలు దిక్కుల నిల్పుదు ధర్మముం ధరన్

తోడి—ఏకతాళం

ప॥ ఓరోరి! కలుషాత్మభ్రష్టా-క్రూరా! మహాద్రోహి।

అ॥ ప॥ ఏరీతిగ నాజనకుని చేసితి-వెంతగతికిఁ దెచ్చితివాతని! నీ
దారుణమగువ్యభి-చారమునందున త్రాగుబోతుతనమందున
వానిన్।
చేరిచినూడిచిధనసర్వస్వము-చివఱకుఁ బ్రాణముదీసినపాతకి॥వో
క్షమియించిననీవలన క్ష్మాతలముక్రిమముగ పాడగుగాననిన్నికను
ఖడ్గధారచే గూల్చి కాకులకు-గావింతు తృప్తిగ బలినిదె॥ వో

త్రాగు—(మఱల గింజుకొనుచు)

మాధ—ఓరోరీ మూర్ఖా! ఎందుకురా గింజుకొనియెదవు

సీ. మధువుగాదిది త్రాగి ♦ మత్తెక్కి పరులహిం
    సలఁబెట్టినీకు ద్రో ♦ హ్యులవుఁజూవ
రోకాంత యిదిగాదు ♦ సోకుగామిస్త్రాబు
    చేసుకనీదగు ♦ చేవఁజూవ
ఆఁడువారలుగారు ♦ అదలించి బల్మిబం
    ధించి నీదగు తెల్వి ♦ తేటజూవ
తుచ్ఛుండుగాఁడు సి ♦ తోఁ జేర్చుకొనుచుదు
    ర్నీతిబోధించి సి ♦ రీతిఁజూవ
ధర్మసంస్థాపనార్థమై ♦ తరలివచ్చి
మీదుదుండగములఁజూచి ♦ మిమ్ముగూర్చి
భూమిభారంబుదీర్చి స ♦ మ్మదముగూర్చ
నవతరించినవిపాలి ♦ యమునఁడితండు.

(పొడిచి చంపును.)

మాధ—ఇక్కడికి నేనువచ్చినపనులన్నియు నెరవేఱినవి (రాజభటుని వంకఁదిరిగి) ఏమిరా! మూర్ఖా! చేతులకు సంకెళ్లుఁ దగిలింతువా?

భటుఁడు—అయ్యా! రాజాజ్ఞ నిర్వర్తించుట మావిధియగుటం జేసియట్లొనర్చితి. మహాప్రభూ? క్షమించుము.

మాధ—ఇఁకఁగనుమెలఁగి వర్తింపుము పొమ్ము.

భటు—చిత్తము (పోవుచుండ)

మాధ—ఓరీ? యిటురమ్ము. నీవుపోయి జాంఘికుని బిలిచి యిటుల చాటించుమని చెప్పుము. దుర్మార్గుడైన రాజును మంత్రియు చచ్చిపోయినందున విక్రమవర్మపుత్రుఁడు మాధవవర్మగారు సింహాసనమధిష్ఠించుచున్నారలు కాన బ్రజలెల్లరు సుఖముగా జీవించవచ్చును. ఈవిధముగా జాటింపఁబంపుము. అంతియేగాక నేనిచ్చు యీలేఖఁగొనిపోయి సదానందవర్మయెచట నుండెనో తెలిసికొని వానికిఁ దక్షణంబంద జేయుము. పొమ్ము.

భటు—చిత్తము (పోవుచుండ).

మాధ—ఓరీ! యింకొకమారియిటురమ్ము. నీవుమామొందటి భటులను దోడ్కొనివచ్చి యీశవముల కడఁ గాపలా యుంచుము. నేను బోయి యుచితక్రియలనిర్వర్తింపి తెలుపాలోచించెదను.

భటు—ఆజ్ఞ.

(అందఱు నిష్క్రమింతురు)



శ్రీ

శాంతిదాసవిజయము

—ప్రథమాంకము—

ప్రవేశము — వెంకటశాస్త్రి రామావధానులు —

వెంక — ఇదుగో! రామావధాని! కీర్తివర్మగారివివాహమునకు వచ్చి నావు కావేమోయి!

రామ — నేనొక కార్యాంతరమునకుఁ బోయియున్నాను. అందుచే వీలుకలుగ లేదు.

వెంక — ఎక్కడికి కేమిటి? కాస్త చెబుదూ.

రామ — నిరంకుశపురప్రభువు చచ్చిపోయినాడు. వానికుమారుని పట్టాభిషేకమునకుఁ బోయియుంటిని.

వెంక — సంభావన లేమిచ్చినారు?

రామ — వరహా వరహా యిచ్చినారు సంస్కారులకు.

వెంక — నీపేరు సంస్కారులపద్దులలో పడ్డదా?

రామా — ఆహా! పడ్డది వాడిదయవల్ల.

వెంక — ఎవరిదయోగ్! నాచెవిని వేయగూడదా యేమి?

రామ — ఏమిరహస్యమా? వానకక్కడొక సహాధ్యాయియున్నాఁడు. వాడిపేరు శాంభోట్లు వారికి పౌరోహితుఁడు వాఁడే.

వెంక — అటువంటిశద్దుంటె నాదాకా రానిస్తావు!
రామ — నీవు మాట్లాడనిస్తావు? మాటవరుసకంటూవుగాని; సరేగాని కీ
ర్తివర్మగారి వివాహం బాగా జరిగిందా?
వెంక — ఏదో ఎఱుగనట్టూ! సంసారిపక్షము. బాగోగులకేమిగానిరత్నం
వంటిపిల్ల. మణిపూసవంటికుఱ్ఱవాఁడు. వారిద్దరికి భగవంతుఁడు
కుదర్చినందులకుఁ జెప్పాలి. వాళ్లదాంపత్యంచూస్తే ఎంతము
చ్చటుందోయ్.
రామ — పద్దేనాత్రిపడ్డది?
వెంక — బొత్తుగా లేకపోలేదు. అపారవారు.
రామ — ఏదో నివ్వూరుకోలేదు. కొట్టాపుడావు.
వెంక — ఊరుకుంటే యెట్లానాయనా? పదిమందిపిల్లలగా నేను బ్రత
కాలి.
రామ — సరేగాని పిల్లవానిదేవూరు? వారెలాంటివారు? వారివల్లఁ
గూడ పాంతేమైనా పడ్డావా?
వెంక — అదేపూజ్య! పిల్లదానిగొడవచాలావున్నది. మొత్తముమీఁద
గుణవంతురాలు.
రామ — అంతగొడవేమున్నదోయి నాయనా! చెప్పు. చెప్పు. కూరుచో
సావకాశముగా మాట్లాడుదాం.
వెంక — (కూర్చుండి) ఎక్కువేమిలేదు. పిల్లకు తల్లిలేదు. తండ్రివుండి
యు లేనివాండ్లజాతే. అన్నగారొకాయన ఉన్నాఁడట. కా
ని వారిజాడప్పటికి పిరిజాడవారికి లేదు. ఎవఁడో ఒకదుర్మార్గుఁడు
మీనాయనను చంపి చెదరా అని తీసికొనిపోయి పెట్టరాని క
ష్టాలన్నీపెట్టి తనను పెండ్లిగలియుమని నిర్బంధిస్తే ఆపిల్లది. వొప్పు
కోలేదని చీకటికొట్లోబంధిస్తే యీకీర్తివర్మగారా దారినివస్తూ
పాప మాయమ్మాయి యేడ్పువిని రక్షించి తీసుకవచ్చాఁడు

వారికి వారికి భగవంతుఁడు కూర్చాఁడు ఏదో అయిపోయింది.

రామా—అయితే తెలియకడుగుతాను. భార్యను గట్టిగాన్నాఁడెగదా, పెద్దసంసారమీఁదాలి. అందులో సుక్షత్రియవంశమున బుట్టినవాఁడు. ఆరాజలాంఛనాలు, ఆ ఘోషాలు, అమర్చుకోడానికి తగినధన మేదోయి.

వెంక—అది యదృష్టము నుబట్టి వుంటుంది. ఆపిల్లది అడుగుపెట్టిన వేళా విశేష మేమోగాని అతని వివాహాని కెంతమంది పూనుకొన్నారు ఎంత వైభవముజరిపారు. కానుక లెన్ని! కట్నాలెన్ని! అబ్బా! రాజాధిరాజులయిండ్లలోఁ గూఁడ అంతగొప్పగా అవుతుందని అనుకోనుసుమీ. అయితే నీవు పట్టాభిషేకమునకు వెళ్ళితివిగదా? ఇడుగో చూడు. గడియగడియకు పట్టాభిషేకాలేనా? మొన్ననే గాదుటోయి పట్టాభిషేక మయింది? వడసార మేడాదికాలేదు.

రామా—అతఁడు మహాక్రూరుఁడు; ప్రజాఘోషకూడా చాలా యెక్కువైపోయింది. అబ్బా! ఆపరిపాలనము, ఆకఠినశాసనములు దలంచుకొన్న గుండెలు వ్రయ్యలైపోవునయ్యా? నాయనా! ఆయనకొక మంత్రిగారు తగుల్కొన్నారు. రాజు పేరుకేగాని అతఁడే రాజరికమంతయు. ఇట్లా పాపం పెంచారు పెంచారు. ఒక్కమాఱుగా పటాపంచలైపోయింది. భగవంతుఁడు కళ్లుతెఱచాఁడు. ఇదుగో చూడు వెంకటశాస్త్రీ!

గీ. పాపపరిహారమొనరింపఁగ వైనదేవుఁ
డొకఁడుగలఁడని భయపడుచుండి నీతి
తో మెలంగుచునున్న చో దుదురువాని
దయనుముక్తిఁ గణింత్రు యా ధార్మికగను.

వెంక—ఎల్లా చచ్చాడేమోయి.

రామా — ఎల్లాగయితేనేమి చావడానికి; పాముగఱచింది చచ్చాఁడు. మంత్రిని రాజకుమారుఁడు అంటే తెల్సిందా ? ఇప్పటి రాజుగారు పుణ్యముగట్టుకొన్నారు.

వెంక — ఇంకా విశేషాలు చెప్పవోయినాయనా! బొత్తుగా కనుపించనే కనుపించవు. కనబడ్డప్పుడైనా కాస్సేపుగూర్చుండవు. ఇప్పటి రాజుగారి ప్రభుత్వమేమైనా బాగున్నదా !

రామా — వేఱేయడుగవలయునా ! ప్రజలందఱు హాయిగా నిద్రించుచున్నారు. ప్రపంచమంతా యొక్కమాఱుగా తల్లక్రిందైపోయినట్లుగా యున్నది.

వెంక — ప్రభుత్వమంటే అట్లావుండాలోయ్. ప్రజాసౌఖ్యమే రాజుసౌఖ్యము. ప్రజలంతా గొల్లున గోలపెట్టుతూవుంటే ఆరాజరికానికేమివృద్ధిపుంటుంది! జనవాక్యంతు కర్తవ్యమ్మని పెద్దలవాక్యము నిత్యమూ వింటూనే యుంటామయ్యెను.

రామా — కీర్తివర్మగారి కొక్కడనో సేనానాయకత్వమవుతుందని వాడుకగానున్నది నిజమేనా ?

వెంక — ఇంకా నిజమా అని అడుగుతూవున్నావా ? అతనికీర్తిచంద్రికలిదివఱలో నలువైపుల బాగావ్యాపించియుండడముచేత ఈ శ్రీనగరమహారాజావారతని వివాహసమయమున వచ్చి పదిదినములుండి వెంటపెట్టుకొని వెళ్ళినారు.

రామా — పెండ్లి అవడమూ ఉద్యోగంగుదిరి ప్రవేశించడం కూడా అయిందిగా! ఎంత అదృష్టవంతుడోయి. భార్యనుగూడ తీసికొని వెళ్ళినాఁడా ?

వెంక — ఇంకాలేదు. ఆతనిచిరస్నేహితుఁడైన లక్ష్మణవర్మగృహమునందుంచి వెళ్ళినాఁడు. మఱల గొద్దిదినములలో వచ్చి తీసికొని వెళ్ళఁగలఁడు. సరేగాని మళ్ళ ఎక్కడయినాపద్దులుంటే కాస్త చెబుతూవుండూ. నిన్న మఱచిపోనులే. అయితే పట్టాభిషేకస

సమారాధనలలో పిండివంటలు దిట్టంగా మెక్కివుంటావు. నేనుతినకపోయినపోనీగాని వాట్లపేరయినా చెబుదూ వినివైమనసంతోషించెదను.

రామా—గారెలు, బూరెలు, పూర్ణంబూరెలు, బొబ్బట్లు, పులిహోర, పకోడీలు, లడ్డూ, దూత్ఫేడ, హల్వాలు, ఆవడలు, ఉపమాలు, జంతికలు, ఇడ్డెనులు, జిలేబి, కారపప్పుస, కారబూంది, కాజాలు, సజ్జప్పాలు, పెసరట్లు, రవ్వదోసెలు, బర్ఫీలు యింకాయింకా చక్కెరపొంగలి, దద్ధోజనం అబ్బే' చెప్పలేనయ్యా వాటిపేర్లు. నోరువూరుతుంది.

వెంక—ఇవన్నీతింటే కడుపునొప్పన్నా రాలేదటయ్యా !

రామా—వస్తేనేమి మహారాజు మనబోటివాళ్ళంతా యీఅవస్థలు పడుతూ వుంటారని వామరకు, పిప్పరమెంటరకు, సోడాఫుడ్డు చక్కగా సరఫరాచేయిస్తూ వుండేవాడు. గనుక నాసామి రంగా అని అట్టె కూరుకుచేవాళ్ళము.

వెంక—ఆభగవంతుడు మనవాండ్లకింతాగ యెందుకు పెట్టాడోగాని.

గీ. ఘృతము గరిటెడైన । గృహమునందున వేసి
కొసరు పరులయుండ్ల । కూడుతినగ
పరువులెత్తిపోయి । వాయవాయలమెక్కి
పొట్టబరువువేసి । మొత్తుకొందురు.

ఇదంతా యిట్లా పెట్టు. సంతోషపూర్వకముగా వారిచ్చుసంభావనలకు మనవాండ్లుతృప్తిపడరుగదా. తోరణాలు తెంపడం; మనవాళ్ళలో మనవాళ్లు పోట్లాడుకోవడం, జంఝాలు తెంపుకోవడం; అబ్బా! యెన్నికష్టాలైనను పడుతారుగదా.

రామా—పోనీలే. ఎవరివృత్తి యెవరుమానుతారు. మనవాళ్ళను మనమే వెక్కిరించుకోవడమా. ఇంక పోదాముపద నడువు.

(ఇరువురునిష్క్రమింతురు.)

శ్రీ

శారదావిజయము.

—సప్తమాంకము—

ప్రవేశము మాధవవర్మ—సదానందుఁడు

మాధ—ఆర్యా! సదానందా! ఈవఱకున్న రాజశాసనంబు లెంతకాఠిన్యదశయందున్నవో అయ్యవి ప్రజానీకము నెట్లు బాధించుచున్నవో తానెఱుంగనివిషయముగాదు. అట్టి క్రూరశాసనభూయిష్ఠమైయున్న యీ రాజ్యంబును నేఁటికి నేను పాలింపవలసియున్నది గదా! చూడుఁడు ఎంతటికష్టము వహింపవలయునో!

సదా—దేవా! అందువలనఁ గష్టములున్నటుల నా కేమియుఁ దోఁచుటలేదు. పూర్వశాసనముల కనుకూలవర్తులరై కేవలధనార్జనాపరు లగువారికి మాత్రమే తమశాస్త్రంబులు కష్టంబుగాఁ గాన్పించగలవు. రాష్ట్రమందలి ప్రజలెల్ల రాక్రూరశాసనంబులకుఁ దాళఁజాలక అనుదినముచు వేయిదేవుళ్లకు మ్రొక్కుకొనుచుండ నీశ్వరానుగ్రహమునఁ దాములభించుట మాభాగ్యమే యనితలంచుకొనుచున్న ప్రజలు తమశాసనంబు లాచరణంబులోఁబెట్టులకు సంసిద్ధులైయుండ, దమకొక్కింత కష్టంబుగలుగునా! తామంతఁ గష్టమొందుండఁగాఁ బ్రజలుచూచియూరకుందురా.

మాధ—అమాత్యశేఖరా ! చూచితిరా ! మీరియామకము మీకొం
పనేమియుంచినది మీరాగతి గజగళమందుఁ బూలహారము వై
చుచు నట్టినియమ మేర్పరచకున్నచో యీరాజ్యంబున కింతటి
విశుద్ధశరీరుండెడిదినుఁడీ ! అప్పుడు తామెవ్వరో నేనెవ్వరనో
గదా.

సదా—నేనొర్చిననియామకమే యుక్తమైనది ఇప్పుడు తలంచుకొ
నుచున్నాఁడ. ఏమందురా! నేనట్టినియామకమే యేర్పరచకు
న్నచోఁ దామీవిధముగ మా కొంబర్పాలకులగుట సంభవించ
దుగదా ! ప్రజలెల్లరు దీపారాధనమొనర్చుకొని తమనామ
మును పదేపదే స్మరించుకొనుచు భగవాను నారాధించు
చుందురు.

మాధ—అమాత్యా! ఇందునాఘనత యీవఱ్ఱాత్రి మేసియులేదు. తమ
వంటిపెద్దల యాశీర్వచనప్రభావమున్నచో నస్మదాదు లెంతటి
ఘనకార్యములైనను నవలీలగడవ గలరు. ఆర్యా! ప్రజాహిత
శాసనంబులను కూర్చి నా యభిప్రాయమును రాజసభయందిట్లు
వ్యక్తీకరింపఁదలఁచియున్నాఁడ. ముందుగఁదమమోదంబును
బడసినచో నామనంబున కెంతయో తృప్తికరముగనుండును.
(కాకితమొకదానిఁదీసి) అస్మద్దేశీయులారా !

క. క్రూరశాసనములమీరు కొందుఁనట్టి
దినములుగతించిపోయె మీకు మనములంను
స్వాస్థ్యములఁజెంది సుఖులరై. పరమముదము
నొందనుండంగఁగోరుచు న్నాఁడమిమ్ము.

ఇఁకమీఁద జారచోరత్వములకుఁ దావులేకుండునట్లు నలయురక్షణసై
న్యంబును నియమించితి. నుండగీయుల దురాగతంబులడంగు నేర్పా

టులొనర్చి వలయున్యాయస్థానంబుల నేర్పరపించితి. మద్యపానాది దురాచారములను బూర్తిగ నిషేధించుచు వలయుశాసనంబుల స్థిరపఱచితిని. ఆర్యమతసాంప్రదాయ విరుద్ధాచారములొనర్చుచున్న వెలకాంతలకు వివాహనిర్బంధనము లేర్పరిచితి. ఈవరలో నట్టి హీనవృత్తియందుండి ప్రవర్తించిన వారలకుం దగినవృత్తుల కల్పించితి. జాతీయాభివృద్ధికి తగినవిధానము లేర్పఱచితిని. సమస్తకళల పునరుద్ధారణకొఱకు వలయు పాఠశాలల నేర్పఱచితిని. ఈవరలోం బ్రజలను పీల్చిపిప్పిచేయుచున్న విపరీతపుపన్నులం దగ్గించి ప్రజోపయోగకరములగు పనులకుం గావలసిన ద్రవ్యమును మాత్రమే ప్రజలనుండి రాబట్టుటకు నియమము చేసితి. కాన మీరింకస్వేచ్ఛాచారముగ మెలఁగుచు మీమీకష్టంబు లెప్పటికప్పుడు మాప్రతినిధులమూలమున నాకెఱుకపఱచుచుండిన నను కట్టుకొని శక్తికొలంది సాయపడనుద్యుక్తుండనై యున్నాఁడను. ఆర్యా! ఇదియ నాప్రకటనము. ఇందు నింకనేమైనం జేర్పదగినవున్న యెడల దయయుంచి తెలుపుము.

సదా— దేవా! సకలసద్గుణగణవిరాజితుండవై సమస్తవిద్యల నార్జించి పరోపకృతికిఁ బాటుపడఁ గంకణముఁ గట్టుకొనినమీరలు ప్రజాసౌఖ్యంబున కేవియవసరములో వానినిగుర్తించకుందురా! నాయట్టివాఁడు దేవరకు లోపములుదెలుపుట గూడనా! ఎంతమాటంటిరి?

మాధ— ఆర్యా! నాతండ్రి యింతటివాఁడై పోవునని స్వప్నమునందేని దలంచనైతిని సుండీ?

గీ. తల్లిజీవించియున్నప్పు డీ ధరణియెల్ల
చేతిలోనున్న నాఁడు యీ రీతిఁగాక
ప్రజల కామోదుఁడై పరి పాలనంబొ
నర్పఁగాలేదె నాతండ్రి న్యాయవిధిని.

చెడుకాలము చేరువగువేళకు నిట్టివిపరీతంపుబుద్ధులు పుట్టుచుండుట స్వాభావిక బని యార్యులుపల్కఁ బల్కులకిప్పుడు తార్కాణంబుగంటి ని. సదానందదేవా! మఱియొకవిషయము నాహృదయపీఠి జేరి యనుని మేషంబునుగలఁచి కలఁచి నాకతివిచారమును గలుగఁజేయుచుండును.

గీ. ఏలుటకుభూమియున్నది ౹ చాలధనము
గలవువాహనములుపెక్కు ౹ గల్వుకరులు
హయములున్నవి యెన్నియో ౹ యైననేమి
ఫలము దినుటకు నెవ్వారు ౹ గలరునాకు

గీ. భార్యయాలేదు తల్లియా ౹ పరమపదము
జేరెనాతండ్రియుటు మృతి ౹ జెందెనాదు
ముద్దుసోదరినువీడి ౹ పోయెనిటులఁ
దుదకునేకాకినాచేను ౹ బ్రదుకవలసె.

గీ. మామ కే నిట నుంటినన్ ౹ మాట తెలియ
దయ్యెదెలిసిననేమి మే ౹ నత్తయంత
కతివహించి యుంట ౹ నాకడకువారు
వత్తురనియాశయునునన్ను ౹ వదలిపోయె.

మంత్రిసత్తమా! వీరివారిమాటకేమిగాని నాసహోదరిని దలంచుకొని యప్పుడెల్ల నాగుండెలవిసిపోవుచుండును.

ఉ. అంతటికష్టముల్ దొడరి ౹ యాఁకటిబిచ్చమునెత్తుకొన్న ర
వ్వంతయుఁజింతనొందదుల ౹ వంబును ఖేదమునొందనత్తగా
రంతటికష్టబూనిననునంతముఁ ౹ జేయఁగఁబూనుకొన్న • నే
నెంతగధైర్యమూనినను ౹ యీపరితాపము నార్పనైతిగా.

(చెల్లెలినుద్దేశించి) హాసహోదరీ! ఎంతవిచారమును బెట్టితి వమ్మా!

మ. నిలుచున్నన్ బసుకొన్నఁ గూర్చొనిన గా నిన్ దండిదిన్నప్పుడున్
గలలో నేనియు నీ వెగాన్పడుచునన్నావ్! చిన్ననాఁ డట్టులన్
బలుకన్ లేదె విడన్ క్షణంబనియిటుల్ భావ్యంబె నన్బాయ నా
పలుకుల్ వినులఁ జేరఁ ద్రోయిడిసి వా ప్రాణాంబ! నాసోదరీ

గీ. భిక్షుకుఁడనంటనానాఁడు పెట్టనైతి
నిట్టు రాజత్వమబ్బినఁ బెట్టనైతి
పట్టెడన్నంబుఁ జేతిలో కట్టలేక
పోయిననునున్న నొకరీతి యాయె నీకు.

గీ. ఒక్కగర్భాన నుద్భవ మొందినట్టి
సోదరినిగావలేనట్టి యాదరిద్రు
జన్మమొక జన్మమాయట్టి చనటమనుట
భారమేగద భూదేవి పాపమేమొ.

ఓయమాత్యశేఖరా!

గీ. కన్నులామూతవడి నాకు మన్నుమిన్ను
గాన్పడుటలేదు దేహంబు కంపమొందె
నడకఁ దొడఁగెను గాళ్ళులు గడగడనుమ
దీయసోదరి జ్ఞప్తికిఁ దెచ్చుకొనుట.

చచ్చినతల్లిదండ్రులపై యింకనొకటే యాశగదా! బ్రతికియున్న చెల్లెల
పై నట్టి స్నేహశీలతను దెంపుకొనుట యేరీతిసంభవించును.

గీ. బ్రతికియున్నంతదనుక నేవలననేని
మఱలఁజూచెదమనువాశ మానవస్వ
భావికంబౌట మనములో వలనుదఱచి
తఱచియేడ్పించుచుంటతి ధ్యంబుగాదె

సదా—ఆర్యా! తమవంటివారు విచారించుట ధీరోదాత్తలక్షణంబు
గాదు. కష్టసుఖంబులు కావడికుండలవంటివిగాని స్థిరముగా

లుచునవిగావు. తగువారిని నియమించి తమసోదరీమణిని వెదకించుదము. కాన శాంతివహించవేఁడెదను.

మాధ — మంత్రిపుంగవా! నామనంబునకు శాంతిగాక యేమున్నది! నాకష్టసుఖంబులకు సంతోషసంతాపములు చెందఁదగినది నా సోదరీమణియొక్కతియేకదా! కాలకర్మవశంబున నాపెగూడ దవ్వైనది. నేనొక్కఁడ నేటాయినై పట్టెడన్నంబుకొఱకు నీపాట్లను చేతబట్టుకొని జీవచ్ఛవంబనై బ్రతికియున్నాఁడను. ఈనాటిసంగతియా, ఈనాటిలోకమా? ఇంక నాసహోదరి జీవించియుండునా?

గీ. నాకొఱకు నెంతగాఁ దాను శోకమంది
ప్రాణములవీడెనో లేక మానహాని
కోర్వఁజాలక నాచెల్లె గుండెవ్రీలి
తాదృశావస్థనొందెనో యేదొజరగె.

[అంతనొక రాజభటుఁడు ప్రవేశము]

మాధ — ఎవరురా నీవు! అంతరోజుకొనుచు వచ్చుటకుఁగతమేమి?

రాజభ — దేవా! అవధరింపుము. ఎవ్వరో యొకస్త్రీ యార్తయై విలపించుచు దేవరదర్శనంబభిలషించి హజారముకడ నిరీక్షించియున్నది.

మాధ — సదానందమూర్తీ! స్త్రీయట. పోయి యెవ్వరో విచారించి తోడ్కొనివత్తురా?

సదానం — చిత్తము (వెడలును)

మాధ — ఆర్తయైవిలపించుచువచ్చినయాస్త్రీ యెవ్వరుచెప్పుమా! ఇంకను నాపరిపాలనంబున దుండగీయులచేఁ బరిభవింపఁబడు స్త్రీలుగలరా! ఎంతవిపరీతము.

గీ. తగినవరపక్షసైన్యముం దటనునిలిపి
జాగ్రతగ నేలు నాకురా జ్యంబునందె
యీతవిపరీతమా! యిది యెట్లుగలిగె
వింతగాఁదోఁచుచుండెవృ త్తాంతమేమొ.

(అంత సదానందుఁడు శారదను వెంటఁబెట్టుకొని ప్రవేశము)

శారద.—మహారాజా! అనాధను; రక్షింపుము.

మాధ—(తనలో) ఈబిడయందు నాసోదరీమణి లక్షణంబులుగాన్పించుచున్నవి. శారదయా? కాదుకాదు. శారదయిచ్చటేలకలదు! పోలికచేనట్లున్న మఱెవ్వరైనఁగావలయును. అయినను తొందరయేల? నిలకడమీఁదఁ దెలిసికొందము. (ప్రకాశముగా) ఓ కాంతామణీ!

గీ. శరణమిచ్చితినమ్మ నీస్వాంతమందు
భయమువీడగదమ్మయీ ఫక్కిరాగ
తంబువచియింపుమమ్మద్రో హంబు నెవరు
తలఁచిరమ్మ! రవంతేని దాచకమ్మ.

గీ. నీదగునివాసమేదమ్మ నీదునామ
మేమిటమ్మ, మగండెవ్వ రేమిటమ్మ
సోదరునిరీతిగా నన్ను జూడుమమ్మ
తగినసాయమ్మొనర్తుయ ధార్థమమ్మ.

శారద—(తనలో) నాకీమ్మహానుభావుండు నాసోదరునిగనే గాన్పడుచున్నాఁడు. అయ్యో! నాయట్టి దరిద్రురాలికంతటిభాగ్యమా!

గీ. బిక్షుకుండేమియీరీతి విపులరాజ్య
మేలుచేఁడౌటకేమి యే లీలఁబొసఁగు
మనుజనిఁబోలుమనుజుఁడుం డనుధరిత్రి
నంతమాత్రాననాయన్న యగునెయితఁడు.

(ప్రకాశముగా) దేవా! నాయూరుపేరులఁ దెలుపుకొనుటకు నాకుఁ గ
డుసిగ్గగుచున్నయది. ఏలనందురా?

గీ. క్షత్రియకులంబుమాది డో ॥ శ్శాలి నామ
గండతండేదిమోపని ॥ యుండుపురము
వదలిపోయినకతమున ॥ పాపియొకఁడు
మానగతి దెచ్చినన్నట్లు ॥ గాసిపెట్టె.

అయ్యా! ఆక్రూరాత్ముఁడు నన్నిట్లు పరిభవించుట రెండవతూరి. వానిపేరు
క్రూరవర్మ

మాధ—అన్నా! నీవెంతమాత్రమును సిగ్గుపడనక్కఱలేదు. నిజముగా
లోచింప సిగ్గుపడవలసినవాఁడను నేను. ఏమందువా?

గీ. నాఁడు రాజ్యంబునందొక ॥ నాతియిటుల
పరిభవంబందుటనుయింత ॥ వఱకెఱుంగఁ
జాలకమహాపకారంబు ॥ సలిపినాఁడ
నాదిగ సిగ్గు తల్లిరో ॥ నీది కాదు.

శారద—(తనలో) కంఠస్వరముగూడ సాత్రతదిగనేయున్నదే. ఇంతలో
నాస హ్లాదగుణికంత మంచిదినము గూడ వచ్చినదా? ఎవ్వ
రైన నేమి? నేనిమ్మహానుభావుని జూచినప్పటినుండియు నీత
పై నాకు సోదరభావ మంకురించుటయేగాక విశేషించి

గీ. మాధవుఁడు బాసిపోయెనఁ ॥ మాటగూడ
మఱపునకువచ్చుచున్నదీ ॥ మానినీము
వదనమును మాటతీఱును ॥ నరుసఁజోడ
పిలుచుటాగీతిగానుంట ॥ వలన నాకు.

(ప్రకాశముగా) దేవా! తాము స్వజాతీయులరైనను, శరణా
గతరక్షణబిరుదాంకితులైనను క్షత్రియాంగన తన భంగపాటులఁ జెప్పు
కొనుటకుఁ గడు సిగ్గువహించుట తామెఱుంగనివిషయముగాదుగదా!

ఇనను క్షమాగుణసంపత్తిగలిగి యాదరభావంబున నడుగుచున్నారు గాన దామటకు నాయంతరాత్మ యంగీకరింపకఁ దొందరించుటచేఁ జెప్పుచున్న దానను — నాపతి కీర్తివర్మ. అతఁడు శ్రీనగరమహారాజుగారివెంట నుద్యోగియై పోవుటసంభవించి తన చిరస్నేహితునియింటికడఁ దాత్కాలికముగా డించిపోయె. ఆదంపతులిర్వురును నన్నెంతయో వాత్సల్యమునఁ జూచుచుండిరి. అంత నొక్కనాఁటిరేయి నొక్కతెను వారి యింటిసావడియందుఁ బరుండియుంటి. గాఢంబుగా నిదురఁబట్టుటచే నేమిజరగెనో నేనెఱుంగను. గాని నాకు మెలకువ వచ్చునప్పటికి నేను నట్టనడిసముద్రంబున నొకనావయందుంటిని. నాకా క్రూరవర్మయు మఱినల్వురు నావికులును కట్టెదుటఁ బ్రత్యక్షమైరి. ఆనల్వురు నావికులును హానిపక్షపువారగుటచే నే నేమిచేయుటకును నశక్తురాలనై పోతిని. ఆత్మహత్యకై దొరకొంటిని గాని సమయంబు చిక్కదయ్యె. నలువైపుల రాక్షసులవలెఁ గావలాగాయఁదొడంగిరి. ఆక్రూరవర్మ నన్నాడిన కర్ణకఠోరవాక్యంబులఁ దమకేమని విన్నవింపను మహాత్మా!

గీ. వెనుకఁదప్పించుకొంటివి నినుసిపుడిట
రక్షణమొనర్ప నెవ్వరు రారదేమొ
పాతకీ! నాయభీష్టంబు నొల్లనైన
తీర్చుకొననెంచి యీరీతిఁ దెచ్చినాఁడ.

అని యెన్నియోవిధంబులఁ దూలనాడి నన్నేమోచేయనెంచఁ జేతికో నొకవిసరువిసరితిని. ఆవిసరుకో గంటికిదెబ్బతగిలి బాధపడుచుండఁగనే నావ రేవునఁ జేరె. నావికులునల్వురాతని యొద్దనకుఁ జేర్చుచుండ సమయముఁజూచుకొని వారి చేతినిబడకుండ నెట్టులో దప్పించుకొని యీవలఁబడితిని. అతఁడీ పురంబునకుఁ జేర్చు నుద్దేశము నాతో నిట్లు వ్యక్తీకరించెను. దేవా! అవధరింపుము —

గీ. ఆపరదేశమేలెడు రాజొకండబలలన్న
జాలివహియించుచుండుఁబోసు కాంత సుతయేని
ఎవఁడు ఘనరాక్షసులను సహరించి తెచ్చి
యిప్పునాఁడో నాలకొసంగు నెప్పుడట్లు

మాధవ—అమ్మా! ఆనావ యింక సముద్రతీరముననే నిలిచి యుండునా!

శారద—అయ్యా! తప్పించుకొనుటకుఁ దగిన వ్యవధి లేనందున నింత వఱకచ్చటనే యుండునని తలంతును.

మాధవ—అట్లయిన నోసుందరీ! వలయు రక్షకభటులను వెంటఁబెట్టుకొనిపోయి యానావికులను బంధించి సభాస్థానమునకుఁ దోడితేవలయును. పోయివచ్చెదరా?

సదా—చిత్తము. సెలవు గైకొనుచున్నాను—(నిష్క్రమించును.)

మాధవ—తల్లీ! ఆద్రోహుల నితండు వెంటఁబెట్టుకొని వచ్చును. నీకింక భయములేదుగదా! కావున నీనామధేయాదులఁ దెలుపుచు నీకతఁడు మొట్టమొదట నొనర్చిన ద్రోహముఁగూడ దెలుపుము. వానియందు నేరస్థాపన మొనర్చి తగురీతి దండించవలసి యున్నది.

శార—రాజా! నామధేయాదుల నావలనెఱిఁగింతును. కాని నాయవస్థను దెల్పుకొందు నాకర్ణింపుఁడు. నేను బాహుబలపురంబున నొకకుటీరమందే కాకినై యుంటిని. నాకొక సోదరుఁడు గలఁడు.

మాధవ—(తనలో) హృదయమా! తొందరపడకుము. ఈమె నిక్కముగ శారదయే. సంశయములేదు. (ప్రకాశముగా) సోదరీమణీ! సంశయనివృత్తురాలవై వృత్తాంతంబు సాకల్యంబుగ నెఱింగింపుము.

శార—ప్రభూత్తమా! నాకింక భయ మెందులకు? నాతల్లి చనిపోయినది. తండ్రి యరణ్యవాసియైపోయెను.

మాధవ—నీవు శారదవా?

శారద—అయ్యా! నీవు మాధవశర్మవేనా?

మాధవ—నే నెవరనో తెలిపెదను గాని నీనామము దోయేగదా!

శారద—అవును. కాని మహాత్మా! నానామము దమ కెట్లు తెలియును!

మాధవ—నేను బాహుబలపురంబున నున్నకాలంబున శారదయను నామెను మార్గంబున నొకండు యెత్తుకొనిపోయెనని వింటిని. అప్పుడామెకొఱకు వెదకి వెదకి వేసారి నిరాశాహతుండనైతిని.

శారద—అయ్యా! ఈదీనురాలియందు దమకట్టి నిర్హేతుకజాయమానకరుణాకటాక్షము యేలకలిగె.

మాధవ—నాసోదరీమణియగుటచేత. (చివాలున లేచి శారదను కౌఁగిలించుకొని) హా! సోదరీమణీ! శారదా! ఎన్నిదినంబులకు నిన్నుఁ జూడఁగల్గితి

శారద—తమ్ముఁడా!, బ్రతుకుండవే. నీకింతటి మహోన్నతపదవి యెట్లు వచ్చినది తండ్రీ!

మాధవ—అమ్మా! శారదా! నావృత్తాంతం బెఱిఁగింతుఁగాని తల్లీ

గీ. పాతకుఁడు కుచ్ఛుఁడను జేత వాతగాని
పట్టిదేబెను జెల్లెలా యిట్టిదశను
నున్ననీమోము జూచుచు నున్నవాఁడ
ప్రాణములగోలుపోక యీ పగిది బ్రతికి.

గీ. చెల్లెలా దుఃఖవారిధిఁ జేర్చి నన్ను
బాసిపోతివె యని వాడ వాడలందు
విపినములయందుఁ గలయంగ వెదకి వెదకి
యేడ్చియేడ్చి నిరాశచే నిట్టులుంటి.

గీ. నిన్నుఁ గూర్చి మనంబున నున్న దుఃఖ
మొక్క తృణకాలమును విడకుండ నాకు
ధైర్యముఁ గలంచి యెల్లు మందమతిఁ గూర్చి
బాధపెట్టునో నామంత్రి వరుఁడు సాక్షి.

ఓ పతివ్రతాశిరోమణీ!

గీ. నివిపత్తు నివారింప నేరనట్టి
యీదురాత్మునిపైఁ బ్రేమమేలనమ్మ
కూల్చఁగదవమ్మ శాపపావకును బ్రయోగ
మొనరఁగాఁ జేసి తీరిపోవును ఋణంబు.

చెల్లెలా! కనుపించినవారినెల్లర నడిగితిఁగాని యొక్కరును సరియగు సమాధాన మొసంగరైరి. ఆహా! దుర్మార్గుఁడా క్రూరవర్మ యెంతటి ద్రోహంబునకుఁ బూనుకొనియెను? తల్లీ! నాకోరినరీతి నా తమవారును విడిపించుటకుఁ బూర్వము నాకొక్కకోరిక గలదమ్మా. ఏదందువేని.

చ. చటులతరప్రకోపమున శస్త్రముఁ దాలిచి యీదురాత్ముని న్
కుటిలను ముక్కముక్కలుగఁ గోయుచుఁ బక్షిసమూహమెల్ల మె
క్కుటకెగురంగ వైతునిటు క్రూరులనుం క్షమియింపరాదు యి
క్కటులకుఁ గారకుండితఁడు గావున దేహము తొందరించెడిన్.

శార — అగ్రజా! నాకే యంతటి యాగ్రహము జనించెనుగాని అకు దాననై, నిరాయుధురాలనై యొంటరికత్తెనై యేమిచేయుటకును నిరాధారురాలనై పోతిని. నేనుఁ గూడఁ బరనారీమణిరీతి వంతల పాలొనర్చిన యీదురాత్ముని,

గీ. పట్టిబంధించి తెచ్చిభూ భారమడఁచి
క్షత్రియకులంబునందు యశస్సుఁ గూర్చుఁ

పేర్మి నన్నలను మాలికగ వాల్చు । వీరుఁ డెవఁడు
గలఁడో కోయన్న శంకను । గలిగియుంటి.

అట్టియాశ నేఁడు సార్థకంబగుట చిత్తంబున శాంతివొడముచున్నది. మాధవా! నా శాంతంబునకు మఱి యొంకకారణముగలదు. ఏమందువా?

గీ. ఎవఁడు లేని వేళ । నిగురాత్ముఁడు నన్ను
తస్కరించి యింత । దాకఁ దెచ్చె
అట్టి దాసిచేత । శాపాపిదిక్కుల
సంభవింప జిత్త । శాంతిఁ జెందె.

మాధ — అవునమ్మా అవును. చెల్లెలా! నీవు వివాహితవైనట్లుగ న్పడవైనావు. నిన్నుఁ జేపట్టిన వీరుఁ డెవ్వఁడమ్మా! ఛీ! ఆతండు వీరుఁడే కాఁడు. వీరుఁడేయైనచో,

గీ. భార్యపరులచేత । పరిభావమందుట
చూచుచూరకున్న । నీచుఁడగునె
అట్టిమందు నట్లు । చెట్టఁబట్టితివమ్మ
తెలిసి గోతియందు । దిగిన యట్లు.

శార — అన్నా! సకలసద్గుణగణనియుండగు నమ్మహానుభావుని యట్లు తిరస్కరింపకుము. ఏమందువా? నా రాసమయంబున నట్లు తెరసి యీవరకే విన్నవించితిఁ గదా? వారేయున్నచో?

గీ. క్షత్రియాండజాత వంశ । విఖ్యాతిఁ గలుగ
సాదుబన్నంబు లొలగించి । నారు మొదట
అట్టివారిట్టి తుచ్ఛకా । ర్యంబు జరుగు
చుండ చూచుచుఁ దా మూర । కుందువారె.

అంతియగాక నాపత్సమయంబున నారట లేకుండునట్లు జేసి శ్రీమ

న్నారాయణమూర్తి నాకుపకారమే యొనర్చినాడుగాని అన్యాయ మొనర్పలేదు; నాభర్తగారచ్చటనే యుండి యీ కార్యమంతయు జరిగినచో నాతుచ్ఛుడు మీ చేతులంబో బడుటగాని మన యిరువురకుం బునస్సమాగమ భాగ్యంబుం జేకూరుటకుం గాని వలనుపడకుండెడిది గదా?

మాధ—అమ్మా! నీపతి యింతటి పరిజ్ఞానవంతుఁడా? అతఁడెక్కడకుం బోయినాఁడు, వానిదర్శనభాగ్యంబు మాకెట్లు లభించును?

శార—అన్నయ్యా! నాకును సందేహంకలుగుచున్నయది. వారు నన్ను గొనిపోవుటకై యామిత్రుని యింటికివచ్చి యీయుదంతం బంతయు నాలించి యేగతి విచారించుచుండిరో, యేయే తావుల వెదకుచుంటిరో, యేక్రియనల్లాడుచుండిరో గదా,

మాధ— అమ్మాయీ! అందునగూర్చి విచారపడకుము.

గీ. వలయువారల వెదకంగఁ బంపి నీపె
నిమిటఁ దెప్పించియిచ్చెంతు నిజముతల్లి
తొలఁగెఁ గష్టంబులిఁక సంతోషపడెదు
దినములును వచ్చెనమ్మ చింతిలకుమమ్మ.

(అంతరాజభటుఁడు ప్రవేశించి,

రాజభ—దేవా! దేవరదర్శనార్థమై యొక వీరపురుషుఁడు వచ్చి ద్వారముకడ నిలిచి యున్నవాఁడు.

మాధ—సత్వరముగఁ బ్రవేశపెట్టుము.

రాజభ—చిత్తము (నిష్క్రమించును)

మాధ—అమ్మా! శారదా! ఎవ్వరో నాదర్శన మభిలషించి వచ్చుచున్నారట. నీవు లోనికిఁబొమ్మ. వారితో ముందు సంభాషించి పంపివచ్చెదను.

శారద—మంచిది (నిష్క్రమించును)

కీర్తి—(రాజభటునితోఁ బ్రవేశించి) మహారాజా వందనము.

మాధ—అయ్యా! ఆపీఠముపైఁ గూర్చుండుఁడు

కీర్తి—(కూర్చుండి) మహాప్రభూ! మహారాజసందర్శనార్థమువచ్చునప్పుడూరకవచ్చుట క్షత్రియపురుషున కుచితముగాదని యీ కానుక సమర్పింపఁదెచ్చి యున్నాఁడ! (అని శిరస్సు నొకదాని నిచ్చును)

మాధ—ఓవీరపురుషాగ్రణీ! తమ చరిత్రంబతిచిత్రంబుగనున్నయది. మహారాజసందర్శనార్థము వచ్చునప్పుడు కానుకగా శిరమును దెచ్చి సమర్పించుట నవీనాచారమేగదా. ఇందులకుఁ దామే మొదటివారు. అయినను గారణములేకఁ దామిట్టిపనికిఁ బూనుకొనరని యనుకొనియెదను. పురుషసింహా!

గీ. తామెవరో? యేడనుండియిం కెదాకవచ్చి
నారో? యీశిర మెవరిదో నాకుఁ దెలిపి!
సంతసమొసంగుమయ్యా నా స్వాంతమునకు
క్షత్రియకులాబ్ధిచంద్ర యశస్సముద్ర.

కీర్తి—అయ్యా! నేను ప్రస్తుతము శ్రీనగరమునుండి వచ్చుచుంటిని; శిరంబు కుమారవర్మది; ఆతని జన్మ మతిక్రూరమైనది. అట్టి మహాద్రోహిని జీవింపనిచ్చుట భూభారంబని యెంచి మత్కరవాలంబున కెఱఁజేసి దేవరవారి పారితోషికమంద నిటకు వచ్చితి.

మాధ—(లేచి కౌఁగిలించుకొని) అయ్యా!—తామిట్టికార్యమొనర్చి నాభారమును దొలఁగించినందులకు మీకనేకవందనంబు లాచరించుటగాక నేనియ్యఁగలపారితోషికమే ముండును? అ

యినను దామభిలషించు పారితోషికమెట్టిదియో సెలవిచ్చిన సమర్పించుకొనుటకు సిద్ధుఁడనై యున్నాఁడను.

గీ. కరులొ హయములొ తగినరొ । క్కంబొ రత్న
మయవిభూషణములొ లేక । మంత్రిపదవి
యొ వచించినఁ దీర్చెద । నో విశుద్ధ
చరిత దాపకఁ దెలుపుము । సంతసింతు.

కీర్తి—అయ్యా! మందమతినై మనసు మనసులో లేకఁ బారితోషికము మాటయెత్తితిని గాని వేఱుగాదు, నాకేటికా పారితోషికములు?

గీ. ఆకరాత్మునిఁగూల్చిన । యాగ్రహంబు
బాయకుంటను బొరపాటు । వలనఁ జారి
నాఁడ నామాట నెంటని । నాఁడ నోట
పారితోషికమేలభూ । పాలనాకు.

వధావిధానంబంతయు నెట్లుండినను వధమొనర్చినస్థలంబు తమపరిపాలనలోని దగుటవలన నీశిరంబుఁ దమకుఁ జూపించి పోవలయునని తెచ్చినాఁడ.

మాధ—ఆర్యా! తమనామధేయమును దెలుపరైరి. ఊరేదియో యెఱుంగఁజేయరైరి. విపరీతములగు ప్రత్యుత్తరము లిచ్చుచుండిరి.

కీర్తి—దేవా! నాపేరు కీర్తివర్మయందురు. నా కాపురంబు విక్రమార్కపురంబు. కారణాంతరమున నేను శ్రీనగరంబునకుఁ బోవుచు నాసతీమణిని నా ఆబాల్యస్నేహితుండగు లక్ష్మణవర్మ యింటఁ దిగవిడచిపోతిని. నేను మఱలవచ్చువఱకు నెవ్వరో చోరులామెను దస్కరించుకొనిపోయినట్లు తెలిసినందున నామెకొఱకై వెతకుచు నరణ్యంబులు పట్టణంబులు దిరిగితిరిగి వచ్చుచుఁ గట్టతుదకీపట్టణంబును గూడఁజూడవలయునను దలం

పుణ్యో నొక తెప్పకొయ్య నాధారముఁ జేసికొని సముద్రతీర
మున నే యీదుకొనుచుఁ గొంతిదూరము రాఁగా నదృష్టవ
శంబున యీదురాత్ముఁడొక నావపైఁ బోవుచుఁ గన్పడె. అం
తనెట్లో యెట్లో నానావఁ బట్టుకొని లోనఁ జేరి మదీయబా
హుబలపరాక్రమంబున నాదురాత్ముని నావికులను మదీ
యనిశితకరవాలంబునకు బలియిచ్చి యానావతో యిటకుఁ
జేరి దేవరను దర్శింపఁ గల్గితి.

మాధ—తమ సతీమణిపేరు శారదయా!

కీర్తి—దేవా! అవును; తమకీనామ మెట్లుఁ దెలియవచ్చినది.

మాధ—ఆమె నాసోదరీమణి యగుటచేఁ దెలియును.

కీర్తి—(కౌగిలించుకొని) బావా! నీవేనా? మాధవవర్మవు. ఎన్నాళ్ళ
కుఁ జూడఁగల్గితి, నిముఖపరిచయము నాకెన్నండును లభించక
పోవుటచే గుర్తింపనైతిని నాఁ క్షమింపుము.

మాధ—ఆర్యా! నేనును అట్టి దశయందే యుంట నిరువురమును స
మానులమే నైతిమి. ఇందు నే క్షమించఁదగినదేమున్నది? బా
వగారూ! శారదయిటనే యున్నది. మీరొక్కరే యని వచిం
చి పారితోషికమును గూర్చి విరక్తిభావమును సూచించిరి
గదా? కావున, నేనామెనే మీకుఁ బారితోషికముగా సమ
ర్పించుకొనుచున్నాఁడ ననుగ్రహింపుము! (బిగ్గఱగా)
అమ్మా! శారదా! శారదా!

శార—(ప్రవేశించి) ప్రాణేశ్వరా! ప్రాణేశ్వరా! (కౌగిలించు
కొనును.)

కీర్తి—(ఆనందబాష్పములతో) ప్రేయసీ!

మ. అనుకోనైతిని మొడినిన్నుఁ గనుభాగ్యంబబ్బు నాకంచు నే
ననుకోనైతిని నీసహోదరుఁడు మరాజ్యాధీశుఁడై యుంటఁ జూ

తునటంచుఁ దలపోయనైతినిసురా । త్మహత్త్వంబిందియీరీతి వ
త్తును నేనిచ్చుటకెంచు మనస్సు యునుచే । మోదముఁ గూర్చెగా.
భావగారు! తమకృతజ్ఞతకు నేనెట్టి ప్రత్యుపకారముఁ జేసి పవం
యునో యోచకున్నయది?

మాధ—ప్రత్యుపకారమీరీతిని జూపింపవలయునియా తామాలో
చించుట? మానుఁడు.

గీ. నాకు ముఖ్యమంత్రిగనుండి । నాదు రాజ్య
వైభవంబుల నెల్లగా । పాడునుండి
యుండగా నుంట యోజా । లునయ్య అదియే
ప్రత్యుపకృతిగా నెంతు । భావమందు

కీర్తి—శ్రీనగరమహారాజుగారి కొలువుఁ జేయు నేనిచ్చట నెట్టులుండ
గలను. చెప్పుఁడు!

గీ. మోసమొనరించి మమ్ములఁ । బాసిపోయి
పరులపంచలఁ జేరెనా । పాత్ముఁడుండు
క్షత్రియకులంబునందుమ । చ్చునొక దాని
బెట్టినంచును చీవాట్లఁ । బెట్టరొక్కొ

మాధ—ఆర్యా! నీవందులకై విచారింపవలదు. అతఁడు మనకుఁ
గప్పముగట్టుచు మాయధికారమునకు లోఁబడియుండు వాఁడ
గుటచే వానియాచకమును దప్పక యంగీకరించితీరును. అం
తియగాక యీవృత్తాంతంబొక లేఖ వ్రాసి మన యమాత్యుఁడై
న సదానందులవారిని వానియొద్దకుఁ బంపించెద.

కీర్తి—మీయాజ్ఞకు నేనన్యథావర్తింపఁగలనా? అయినను నిర్లోభర్చ
వ బాగుగామందునేమో యని తలంచెద!

గీ. స్వయముగాఁ బోయి మాధవ వర్మతనదు
ముఖ్యమంత్రిగ నొసరించె భూవిభుండు
గాన యంగీకరింతుర యేనిపోయి
వత్తునని చెప్పివచ్చిన బాగుగాదె!

మాధ— నీయూహా యుక్తియుక్తముగానున్నది. అట్లయిన నెల్లుండి పోయి రావచ్చును.

కీర్తి— (భార్యవంక దిరిగి) ప్రేయసీ! నాకొఱకై యెంతవిలపించి యే గతి నిట్టులఁ జేరఁగలిగితివో యెఱుఁగఁజాలకున్నాఁడఁగదా! వినఁదగుదునేని తత్కథావిధానంబంతయు నెఱింగింపుము.

శార— ప్రాణేశ్వరా! తత్కథావిధానంబేమని యెఱింగింతు. కావలసినకారణార్థంబు లవంబునుదప్పదుగదా! ఏది యెట్టులజరిగినను యీశ్వరమహిమమునఁ జేరుకొనవలసిన చోటునఁ జేరి కష్టంబు నెల్లఁ గడచితిమికదా!

గీ. నన్నుహరియించి యింత వంతలను బెట్టి
నాచరిత్రము నిలనొక్క నాటకముగ
నాడఁజేసిన క్రూరుఁడీ యవనిఁబాసి
పోయెఁ గష్టంబులును దీరి పోయెఁగాదె.

అందుకుఁ దదనుకూలముగనే ప్రాణపతీ! అటుజూడుము.

గీ. హృదయతాపంబడంచి మా మదికి చల్లఁ
దనముఁ గోసింపవచ్చుచుంటినియటంచు
గగనమందుననదె శీతకరుఁడుతనదు
రాక నెఱిఁగించుచున్నాఁడు ప్రాణనాథ!

(అంత సహానంకులవారు ప్రవేశించి)

సదా— దేవా! తమాయాజ్ఞనుసారముగ సముద్రతీరమునకుఁ బోయి చూడ మాకెందును నావగాన్పడదయ్యె. నావకొఱకు సముద్ర

తీరము పొడగునను చాలదూరముపోయి చూచితిమిగాని యెందును జాడ లేదయ్యె. అంతయాశ నిరాశచేసికొని మఱలివచ్చుచుండ మఱల రేవునందు రక్తపూరితమైన యొకనావగానిపించినది. లోనికిఁబోయి చూచితిమి. మనుష్యులజాడ లేదయ్యె. దేవర కీవర్తమానమెఱిఁగింపవచ్చితిమి.

మాధ—అయ్యా! తమరుచాలశ్రమపడితిరి కాని యానావయందుఁగల దురాత్ముని వధియించి తెచ్చిన వీరపురుషుఁడితండే. ఆతుచ్ఛుని శిరంబిదిగో నాకుఁ గానుకగా నొసంగి యున్నవాఁడు. ఈశూరాగ్రేసరుఁడే యీమెను పరిణయంబైనది; తామిట నుండి వెడలినయనంతరంబున నీసుభాంగి చరిత్రసారముచుండ నార్యా—ఈమె యెవ్వరో తెలియునా?

గీ. ఏసతీమణి కొఱకయి యింతదాక
నేఁడ్చి తమతోడనే వచి యుంచినాను
ఆసతిమణి నాచెల్లె లయ్యెయీమె
చక్కదనముల కిక్క మా శారదాంబ.

సదా—(సంతోషముతో) దేవా! నేఁడు కడుసుదినము. సుగుణచారిత్రులగు నీదంపతులఁ గాంచుటచే నాజన్మమతిధన్యము. ఓ దంపతులారా! వందనంబులు.

కీర్తి—ఆర్యా! తాము మాకు పరిచితులయ్యు నేఁడిటమిమ్ము సందర్శించుటచేత మేమిరువురమును ధన్యులమైతిమి.

సదా—దేవా! నాదొక విన్నపము గలదు.

గీ. సార్థకమువచ్చె నిమంత్రి పదవినుండి
తగువిరామము పొందఁగఁ దలఁచినాఁడ
నిమ్మహానియు మంత్రిపదమ్మునందు
నిలిపి నాకుఁ బ్రమోదంబుఁ గొలుపవలయు!

కీర్తి—ఆర్యా! మీరుఁగూడ మాభావగారి పక్షమే యవలంబించితిరా? మహాత్మా! పెద్దలవాక్యంబులు శిరసావహించుట నావిధ్యుక్తధర్మమేయైనను నొక్క విన్నపముఁగలదు.

గీ. బాలురము మేము మీరలు వయసునందు
బుద్ధియందున పెద్దలు మొదటనుండి
రాజ్యతంత్రములెఱిఁగిన పెద్దలగుట
నుండఁగానుండి గాపాడు చుండవలయు!

మాధ—భావా! నేనడుగఁదలచినదియుఁ గూడ నదియే. అయ్యా! సదానందమూర్తీ! మాయభీష్టమీడేర్పననుజ్ఞ నొసంగవలయును.

కీర్తి—దేవా! రాజోత్తమా! తమకీరాజ్యప్రాప్తి యెట్లుగల్గినదో బంధువుఁడనయ్యు నాకెఱిఁగింపక పోతివి.

మాధ—అదంతయు నొకభారతమంతగ్రంధముకలదు. ఇప్పుడు కదిపిన తరుగని యీచరిత్రమును భోజనానంతరమున తెలుపుకొందును సరియా.

కీర్తి—చిత్తము.

రాజభటు—(ప్రవేశము) దేవా! ఎవ్వరో వీరవర్మగారఁట. దర్శనార్థము బాజారముకడనున్నవారలు.

మాధవ—సదానందమూర్తీ—వారే మామేనమామలు. తామెదురేగి తోడ్కొని రావలయును.

సదా—చిత్తము.

(వెడలి వీరవర్మతోఁ బ్రవేశము.)

మాధ—(లేచి యెదురుగాఁజని) మామా నమస్కృతులు.

వీర—చిరాయుష్మాన్ భవ.

మాధ — మామా! ఈపీఠమలంకరింపుము

వీర — (కూర్చుండును)

మాధ — అమ్మా శారదా! భావకీర్తివర్మా! దేవా! సదానందమూర్తీ!
వీరు మా అమ్మగారికి సోదరులు. మఱియు

ఉ. ఆగతిబిచ్చగాడనని హీనుగుణంబులరాశి? శారదా?
ఏగతి నేర్చుచుండి యెటు లేగితివో యని యేడ్చుచుండనా
బాగుగఁజూడఁగానటకు వచ్చినదేవుఁడితండె రానిచో
నాగతియేమియౌనొగద నాకిటు రాజ్యపదంబువచ్చునే

తల్లీ శారదా.

గీ. తల్లితరువాత దల్లియై తఁటమహాత్ముఁ
డితఁడు మనమేనమామ నన్సుతుని కంటె
ప్రేమముంజూపి పోషించి విద్యలెల్ల
నేర్వఁజేసినవాఁడు గంటివా? చెల్లి.

వీర — నాయనా! మాధవవర్మా? ఈమెయేనా చెల్లి. నాఁడుహరియించఁబడిన దీనుగుణంబులరాసియేనా! (దగ్గఱకుదీసికొని) తల్లీ! శారదా! పేరునకు మేనమామనుగాని నే బ్రతికియున్న నేమి? చచ్చిన నేమి?

గీ. కష్టదశయందు మిమ్ముల గావఁగాన
శక్తుఁడనుగాక యీనాఁడు సకలసుఖము
లనుభవించుటఁ గని బంధు గుణనటంచుఁ
జెప్పుకొననోరు విప్పఁ జేసటినమ్మ.

తంత్రీ — మాధవవర్మా! అజ్ఞానురాలై మేనయత్త యొనర్చిన యపరాధంబు క్షమించి నాయనుంగు కూఁతురైన విశారదను వివాహమాడి మాకెల్లరకు మోదముఁగూర్పవేఁడువాఁడ.

సదా.—దేవా! మేనమామలవారి యాజ్ఞ యావశ్య మాచరణీయము. తాము మా కెల్లఱకుఁ బ్రభువులరై యింత కాలము బ్రహ్మచర్య ముం బూనుండుట మాకే విచారకరముగ నున్నయది.

శార—అన్నగారు సత్వరంబ మామగారి యాజ్ఞ నౌదలఁ దాల్చి మా వదినెగారితోఁ గూడి సుఖంబుగ కాలంబు గడుపుకొను భాగ్యంబు గలుగఁ జేయుదు.

కీర్తి—బావగారు! సద్విజ్ఞులరగు తమకు వేఱుగ నేను దెలుపవలసినదే మున్నది.

మాధ—మీ కెల్లరకును యోగివర్యుండును సేనాధిపతియులగుట జన వాక్యం కర్తవ్యమ్మను వాక్యసూక్తి మీ యాజ్ఞ శిరసావహించుచున్నాఁడ. మనకుఁ గాలాతీతంబగుచున్నయది. ఇంక లోనికి బోవుదుమా? సదానంద దేవా! మీరుగూడ మాతోడి పాటు విందారగింప వేఁడెద.

సదా—చిత్తము.

మాధ—సదానందమూర్తీ! మామగారు! బాలుఁడను. నూతనముగ రాజ్యపదవి నందినవాఁడను. చిరకాలమువరకు బాదుగుల నందఱిని కలిసికొన్నవాఁడను. కాన తమయాశీర్వచనము ముఖ్యముగ నాకుఁ గావలసియున్నది.

గీ. ప్రజలు నారాజ్యమున సౌఖ్య మొందుచు సర్వ
సంపదలతోడ యలరారి సంతసంబు
కూర్చుఁ గావుత నా కెట్టి కొఱత లేక
నీప్సితంబులు సతతము లభించుఁగాత.

సదా—తథాస్తు.

(అందఱు నిష్క్రమింతురు.)

—:సంపూర్ణము:—